విలేకర్లు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
అది తక్కువ సమయంలో ప్రజాధరణ పొందుతున్న
మన ప్రజాశక్తి తెలుగు దినపత్రికలో
అనుభవం, ఆసక్తిగల విలేకర్లు కావలెను
ఎటువంటి టార్గెట్లు లేవు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్
నియోజకవర్గ ఆర్.సి
మండల రిపోర్టర్
సంప్రదించండి : 9030320743



తెలుగు దినపత్రిక

# మన ప్రజాశక్తి

ప్రజాగళమే.. మా కలం

www. ManaPrajasakti.com

తెలంగాణ\ ఆంధ్రప్రదేశ్






నల్గొండ | శుక్రవారం | 27-3-2026 | ఎడిటర్: మెరుగు. భరత్ కుమార్ | సంపుటి: 1 | సంచిక:180 | పేజీలు: 8 | వెల: రూ.4/-


## విద్య, వైద్య రంగాలకే

# ప్రభుత్వం పెద్దపీట

- ఈ రెండు రంగాలకు అత్యంత ప్రాధాన్యం: సీఎం రేవంత్ రెడ్డి
- ఆరోగ్యశ్రీ బకాయిలపై వస్తున్నవి దుష్ప్రచారాలేనని కొట్టిపారేసిన ముఖ్యమంత్రి
- రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు
- బోధనాసుపత్రులకు ఆరోగ్యశ్రీ రోగులను రిఫర్ చేసే ఆలోచనలో ప్రభుత్వం
- సీఎం సహాయనిధికి ఆన్‌లైన్ దరఖాస్తులతో అక్రమాలకు అడ్డుకట్ట వేశామన్న సీఎం



**హైదరాబాద్,మార్చి26,**

తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు రంగాలకు కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా కోత విధించే ప్రసక్తే లేదని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చారు. గురువారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. ఆరోగ్యశ్రీ పథకం కింద బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు మూతపడుతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని సీఎం కొట్టిపారేశారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వం రూ. 627 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను మిగిల్చిందని, ఆ భారాన్ని మోస్తూనే పథకం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 8 నుంచి ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వ ఆసుపత్రులకు రూ. 927 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు రూ. 1,480 కోట్లు కలిపి మొత్తం రూ. 2,408 కోట్లు చెల్లించామని వివరించారు.



### హార్ముజ్ జలసంధిపై

## ఇరాన్ పట్టు

- పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ ఇరాన్ కీలక నిర్ణయం
- వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిలో భారత నౌకలకు మినహాయింపు
- భారత్‌తో పాటు రష్యా, చైనా, పాకిస్థాన్, ఇరాక్ నౌకలకు అనుమతి

**ఇంటర్నెట్ డెస్క్,మార్చి26**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ, ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై ఆంక్షలు విధిస్తూనే, భారత్ సహా ఐదు మిత్ర దేశాలకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది.



### ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా

## ప్రధాని మోదీ

- అమెరికా సంస్థ సర్వేలో ప్రధాని మోదీకి అగ్రస్థానం
- 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా గుర్తింపు
- ఇది దేశానికి గర్వకారణమంటూ బీజేపీ నేతల హర్షం
- మోదీ నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రతిష్ట పెరిగిందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ,మార్చి26**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మరోసారి నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన సర్వేలో ఆయన 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. మార్చి 2 నుంచి 8వ తేదీ మధ్య ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ఫలితాలను బీజేపీ నేతలు స్వాగతిస్తూ, ప్రధానిపై ప్రశంసలు కురిపించారు.

## అబుదాబిపై ఇరాన్ క్షిపణి దాడి

- శకలాలు మీద పడి భారతీయుడి మృతి
- అబుదాబిలో కూల్చివేసిన క్షిపణి శకలాలు పడి ప్రమాదం

**ఇంటర్నెట్ డెస్క్,మార్చి26**

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు విషాదానికి దారితీశాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబిలో గురువారం జరిగిన ఓ ఘటనలో ఒక భారత జాతీయుడు ప్రాణాలు కోల్పోయారు. మరొక భారతీయుడు గాయపడ్డారు.



## ఐపీఎల్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్

- ఐపీఎల్ 2026 రెండో దశ షెడ్యూల్‌ను ప్రకటించిన బీసీసీఐ
- ఏప్రిల్ 13 నుంచి మే 24 వరకు 50 లీగ్ మ్యాచ్‌ల నిర్వహణ

**ఇంటర్నెట్ డెస్క్,మార్చి26**

కెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌కు సంబంధించి రెండో దశ షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) గురువారం అధికారికంగా ప్రకటించింది. లీగ్ దశలో మిగిలిన 50 మ్యాచ్‌ల పూర్తి వివరాలను వెల్లడించింది.





### భారత్‌కు అర్జెంటీనా

## 'గ్యాస్' భరోసా.

- 20 వేల కి.మీ ప్రయాణించి చేరుతున్న ఇంధన నౌక
- ఇరాన్ యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాకు తీవ్ర ఆటంకాలు
- సంక్షోభ సమయంలో అండగా నిలిచిన అర్జెంటీనా

**ఇంటర్నెట్ డెస్క్,మార్చి26**

ఇరాన్- అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల గల్ఫ్ దేశాల నుంచి రావాల్సిన వంటగ్యాస్ సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయి. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న భారత్ కూడా గ్యాస్ కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వంట గ్యాస్ రీఫిల్లింగ్ గడువును 35 రోజులకు పెంచడంతో వినియోగదారులకు ఏం చేయాలో తోచని పరిస్థితి నెలకొంది.

### మార్కాపురంలో

## ఘోర ప్రమాదం

- హైదరాబాద్ నుంచి పామూరు వెళ్తుండగా ఘటన
- టిప్పర్ లారీని ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు
- 14 మంది సజీవ దహనం



**అమరావతి,మార్చి26,**

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈరోజు తెల్లవారుజామున ప్రైవేట్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 10 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి ప్రకాశం జిల్లా పామూరుకు సుమారు 40 మంది ప్రయాణికులతో ఒక ప్రైవేట్ బస్సు బయలుదేరింది. మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలోని క్వారీ వద్దకు రాగానే, ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీని బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు బస్సు డీజిల్ ట్యాంక్ పగిలిపోయి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వేగంగా వ్యాపించిన మంటల్లో బస్సు, టిప్పర్ రెండూ చిక్కుకున్నాయి.

### ఆస్తి పన్ను బకాయిదారులకు

## ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

- ఈ నెల 31తో ముగియనున్న వడ్డీ మాఫీ పథకం గడువు
- రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన రూ.6,072 కోట్ల బకాయిలు
- ఈ రాయితీతో ప్రజలకు రూ.1,718 కోట్ల మేర లబ్ధి

**అమరావతి,మార్చి26,**

ఏపీలో ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై విధించిన వడ్డీలో 50 శాతం రాయితీని ప్రకటించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెల 31తో ఈ గడువు ముగియనుందని అధికారులు తెలిపారు.




## దావోస్ పర్యటనలతో 2.19 కోట్ల పెట్టుబడులు

- విపక్షాలు చేస్తున్న విషప్రచారం సరికాదు
- రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయింపు
- ఎంవోయూలు, పెట్టుబడుల అంశాలపై శ్వేతపత్రం విడుదలకు సిద్ధం
- 'టీ సేవలు ఇతర రాష్ట్రాలకు ఓ రోల్ మోడల్

**హైదరాబాద్, మార్చి 26**

మా ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన దావోస్ పర్యటనలతో రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఈ పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభించాయ ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. దావోస్ పర్యటన ల్లో భాగంగా మొత్తం 44 ఎంవోయూల ను ప్రభుత్వం కుదుర్చుకున్నదని తెలిపారు. పెట్టుబడులపై విపక్షాలు చేస్తున్న విషప్రచారం సరికాదని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం మాపై కోపంతో చేసే ఈ తప్పుడు ప్రచారం రాష్ట్రానికి మంచిది కాదని, ఇకనైనా వైఖరి మార్చుకోవాలని సూచించా రు.



## సమిష్టి కృషితో మిర్యాలగూడ మున్సిపాలిటీ

# అభివృద్ధి చేయాలి





### శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి








**మిర్యాలగూడ,ప్రజాశక్తి మార్చి 26:**

మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు పాలకవర్గం సమన్వయ కృషితో పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం మొదటి బడ్జెట్ సమావేశంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మైసమ్మ తల్లి దేవాలయం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీ కౌన్సిల్ ఏర్పాటు అయిన తర్వాత ఏర్పాటు చేసిన మొదటి బడ్జెట్ సమావేశం కావున కౌన్సిలర్స్ అందరూ పార్టీలకు రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు.విమర్శలకు, విబేధాలకి తావులేకుండా సామరస్యంగా అందరూ కలిసి పనిచేయాలి అని అన్నారు.మున్సిపల్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశంలో 2026-27 మిర్యాలగూడ మున్సిపల్ బడ్జెట్ వివరాలు:బడ్జెట్ ఆదాయం 7688.50 లక్షలు పన్నులు 1692.00 లక్షలు, పన్నేతర ఆదాయం రూ.920.50 లక్షలు,డిపాజిట్లు ఒ అడ్వాన్సులు- రూ 220.00 లక్షలు,గ్రాంట్స్ 4856.00 లక్షలు.మొత్తం వ్యయం రూ..7970.50 లక్షలు చార్జ్ వ్యయం రూ.2025.45 లక్షలు,ఇతర నిర్వహణ వ్యయం రూ.488.05 లక్షలు,డిపాజిట్లు ఒ అడ్వాన్సులు రూ.220.00 లక్షలు.మొత్తం ఆదాయం 7970.50 లక్షలు గా చూపించారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పురపాలక సంఘ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, అభివృద్ధికి అనుగుణంగా ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన బ్లడ్ క్యాన్సర్ యువకుడిని కాపాడిన మలక్పేట యశోద వైద్య బృందం




### క్యాన్సర్ వ్యాధిని చికిత్సతో నయం చేయవచ్చు-డాక్టర్ వంశీకృష్ణారెడ్డి

**మిర్యాలగూడ,ప్రజాశక్తి మార్చి 26:**

అత్యాధునిక కేన్సర్ వైద్య సేవలతో క్లిష్టమైన ఏపీఎంఎల్ కేసును విజయవంతంగా నిర్వహించిన మలక్ పేట్, యశోద హాస్పిటల్స్ వైద్య బృందం. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో గురువారం మీడియా సమావేశంలో డాక్టర్ వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ అక్యూట్ ప్రోమైలోసిటిక్ లుకేమియా అనేది అరుదైన కానీ అత్యంత ప్రమాదకరమైన రక్త క్యాన్సర్. దీనిని సకాలంలో గుర్తించి తక్షణమే చికిత్స ప్రారంభించకపోతే తీవ్రమైన రక్తస్రావాలు, సంక్రమణలు,అవయవ వైఫల్యం వంటి ప్రాణాంతక సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుంది. ఆధునిక ఆంకాలజీ, హీమటాలజీ చికిత్సలతో, ప్రోటోకాల్ ఆధారిత కెమోథెరపీ ద్వారా ఈ వ్యాధిలో జీవనావకాశాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయి. ఇటీవల, యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ఏపీఎంఎల్‌తో బాధపడుతున్న ఓ యువ రోగిని సమయానికి ఇండక్షన్, కన్సాలిడేషన్ కెమోథెరపీతో పాటు సమగ్ర సహాయక చికిత్సల ద్వారా విజయవంతంగా చికిత్స చేశారని తెలిపారు.కేసు వివరాలు:నల్గొండ జిల్లాకు చెందిన 20 ఏళ్ల యువకుడు జ్వరం, పళ్ళ దంతాల నుంచి రక్తస్రావం, తలనిర్బంధం మరియు శరీరంపై రక్తస్రావ మచ్చలతో యశోద హాస్పిటల్‌కు చేరాడు. పరీక్షల్లో తీవ్ర ప్లేట్లెట్ లోపం, రక్త సంబంధిత అసమానతలు గుర్తించబడ్డాయి. మరింత పరిశీలనలతో అతడికి అక్యూట్ ప్రోమైలోసిటిక్ లుకేమియా నిర్ధారణ అయ్యింది. రోగికి, ఆర్సెనిక్ ఆధారిత ఇండక్షన్ కెమోథెరపీ అందించడంతో పాటు, పీఆర్‌బీసీ, ప్లేట్లెట్ ట్రాన్స్‌ఫ్యూషన్లు, క్రయోప్రెసిపిటేట్, యాంటీబయోటిక్స్, యాంటీఫంగల్స్, నిరంతర వైద్య పర్యవేక్షణ అందించారు. నేత్ర, న్యూరో, ఈఎన్‌టీ నిపుణుల సూచనలతో బహుశాఖల వైద్య బృందం సమన్వయంతో చికిత్స అందించారు. తదుపరి దశలో రోగికి కన్సాలిడేషన్ కెమోథెరపీ నిర్వహించారు.చికిత్స కాలంలో రోగిని నిరంతరం ల్యాబ్ పరీక్షలు, అవసరమైన స్కానింగ్ ద్వారా పర్యవేక్షించారు.యశోద హాస్పిటల్స్ క్లిష్టమైన రక్త క్యాన్సర్ కేసులను సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించాయి. ఆధునిక చికిత్సలు, అనుభవజ్ఞులైన వైద్యులు,24/7 ఐసీయూ సదుపాయాలతో యశోద హాస్పిటల్స్ కేన్సర్ చికిత్సా విభాగంలో అత్యున్నతమైన ప్రమాణాలను నెలకొల్పుతోంది.యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ డైరెక్టర్ గొరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. యశోద హాస్పిటల్స్ అన్ని బ్రాంచీల్లో అత్యాధునిక కేన్సర్ చికిత్స సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందాలు అందుబాటులో ఉండి, అత్యవసర రక్త క్యాన్సర్ కేసులకు అత్యంత సమర్థవంతమైన చికిత్సను అందించగలమని యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.మరిన్ని వివరాలకోసం - ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378 సంప్రదించాలని మీడియా ద్వారా తెలిపారు.

## నకిలీ బియ్యం బ్రాండ్లను ముద్రిస్తూ ఇతర రాష్ట్రాలకు సప్లై

### వ్యాపారీ నివాసం,గోదాంలో... ఢిల్లీ హైకోర్టు బృందం విస్తృత తనిఖీలు

**మిర్యాలగూడ,ప్రజాశక్తి మార్చి 26:**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ బియ్యం వ్యాపారి చీదర్ల గోపి కి చెందిన నివాసం, కార్యాలయాల్లో గురువారం ఢిల్లీ హైకోర్టు అడ్వకేట్ జనరల్ ప్రతినిధులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.పలు రకాల బియ్యం బ్రాండ్లను నకిలీవి ముద్రించి ఏలాంటి అనుమతులు లేకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటక తమిళనాడు, తెలంగాణకు చెందిన పలువురు బ్రాండెడ్ వ్యాపారులు ఢిల్లీ హైకోర్టులో ఫిర్యాదులు చేశారు.దీనిపై విచారణ ప్రారంభించిన హైకోర్టు ప్రత్యేకంగా అడ్వకేట్ జనరల్ లను నియమించి తనిఖీలకు ఆదేశించారు.ఢిల్లీ హైకోర్టు నుంచి వచ్చిన బృందం ప్రతినిధులు గురువారం ఒకటో పట్టణ సీఐ నాగభూషణ్ రావు ను కలిసి పోలీసుల ఎస్కార్ట్ సహాయంతో తనిఖీలు చేపట్టారు.పట్టణంలోని బ్లూవేల్ ప్యాలెస్ తో పాటు రెడ్డి కాలనీలో ఆయన నివాసం,ఆయన వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేశారు. పట్టణంలోని ఎఫ్సీఐ సమీపంలో బస్తాలు ముద్రిస్తున్న పరిశ్రమలో విస్తృతంగా తనిఖీలు చేసి పలు బ్రాండ్లకు సంబంధించిన బస్తాలను వారు స్వాధీనం చేసుకున్నారు. పిడుగురాళ్లలోని మరో బస్తాల ముద్రించే కేంద్రంలో ప్రధానంగా మిర్యాలగూడకు చెందిన బ్రాండ్లను ముద్రిస్తున్నట్టు వారు గుర్తించారు.బియ్యం వ్యాపారిపై తనిఖీల విషయం పట్టణంలో బియ్యం వ్యాపారంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.





## మహిమగల దేవత మైసమ్మ తల్లి- మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా-బాలకృష్ణ

### నూతన ఆలయ నిర్మాణం ప్రత్యేక పూజలు



**మిర్యాలగూడ,ప్రజాశక్తి మార్చి 26:**

భక్తులు కోరిన కోరికలు తీర్చే మహిమగల దేవత మైసమ్మ తల్లి అని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ సుధా-బాలకృష్ణ అన్నారు. మున్సిపల్ చైర్మన్ గురువారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మైసమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్,పట్టణ ప్రజలంతా మైసమ్మ తల్లి ఆశీస్సులతో సుఖ సంతోషాంగా ఉండాలనీ మిర్యాలగూడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఈడి పంకజను కలిసిన మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 26 మన ప్రజాశక్తి**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి ఈ డి పంకజ తో నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సైనిక్ పూరి లోని కార్యాలయంలో కలిసి నాచారం డివిజన్ భూగర్భ డ్రైనేజీ మంచినీటి సమస్యలపై చర్చించడం జరిగింది. ప్రధానంగా కార్పోరేటర్ గా ఉన్న సమయంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయించిన చాలా పనులు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించడం లేదని అలాగే కార్పోరేటర్లకు గత కౌన్సిల్ ఇచ్చిన కోటి రూపాయల బడ్జెట్ లో నుంచి 20 లక్షల రూపాయల నిధులు జలమండలికి ప్రతిపాదనలు పంపిన ఇప్పటివరకు మంజూరు కాలేదని తెలియజేశారు

శ్రీ రాఘవేంద్ర నగర్ లో మంచినీటి పైపు లైను 8 అడుగుల లోపల ఉండటంతో కొత్త పైప్ లైన్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని పైప్ లైన్ వల్ల మంజూరైన రోడ్డు వేయలేకపోతున్నామని తక్షణమే మంచినీటి పైప్లైన్ పనులు ప్రారంభించాలని కోరారు

కావున తక్షణమే మంజూరైన పనులను ప్రారంభించాలని అలాగే కార్పొరేటర్ బడ్జెట్ 20 లక్షల రూపాయలు కూడా మంజూరు చేసి పనులు ప్రారంభించాలని మాజీ కార్పొరేటర్ కోరారు. సానుకూలంగా స్పందించిన జలమండలి ఈ డి పంకజ త్వరితగతిన పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## చిల్కానగర్ డివిజన్లోని 1 కోటి రూపాయలతో అజమాత్ నగర్ కల్వర్టు పనులు పూర్తి





### మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 26 మన ప్రజాశక్తి**

చిల్కానగర్ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో ఇరిగేషన్ నాలా పై 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టు పనులు పూర్తయ్యాయని రెండు మూడు రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పూర్తయిన కల్వర్టు పనులను పర్యవేక్షిస్తూ కల్వర్టు నుండి కిందికి దిగే సిసి రోడ్డు పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి ఆదేశిస్తూ జిహెచ్ఎంసి అధికారులను కూడా సిసి రోడ్డు పనులను తోరతగతిన పూర్తయ్యే విధంగా మరియు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా మాట్లాడుతూ... ఈ కల్వర్టు నిర్మాణం వలన సికింద్రాబాద్ వైపు నుండి కళ్యాణ్ పూరి మీదుగా చిల్కానగర్ మరియు బోడుప్పల్ వెళ్లే ప్రజలకు కాలనీ ప్రజలకు ఎంతో వెసులుబాటు కలుగు తుందని ఆ ఉద్దేశంతోటే ఈ కల్వర్టు పనులను పూర్తి చేశామని అన్నారు

కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్కి ఇన్స్పెక్టర్ కేదార్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, బంటి గౌడ్, శ్యామ్, ఆజాద్, శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అతిశేష్ రాథోడ్, విశాతట్ ఎన్క్లేవ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, గోపాల్ రావు, హనుమంతు రావు , దామోదర్, శ్రీనివాస్ రెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు



GENERAL జనరల్
ప్రజాశక్తి

# నిరుపేద దివ్యాంగునికి నిత్యావసర సరుకులు పంపిణి

## మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 26 మన ప్రజాశక్తి**

రవి అనే దివ్యాంగుడు మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు ను సహాయం కోరగా తక్షణమే స్పందించి దివ్యాంగునికి నిత్యావసర సరుకులను వారికి ఇవ్వటం జరిగింది దివ్యాంగుడు మాజీ కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రామంతాపూర్ డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు గంధం ఫౌండేషన్ ద్వార ఎన్నో మంచి పనులు చూస్తున్నారు

# భగత్ సింగ్ నగర్ కాలనీ లో ప్రభుత్వమే సర్వే చేసి స్థలాన్ని పంచండి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 26 మన ప్రజాశక్తి**

ప్రభుత్వమే భగత్ సింగ్ నగర్ కాలనీ స్థలాన్ని సర్వే చేసి పేద ప్రజలకు 60 గజాలు చొప్పున పంచాలి ఉమా మహేష్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బోడుప్పల్ సర్కిల్ పరిధిలో 10వ డివిజన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో సర్వే చేసి స్థలాన్ని పేదలకు పంచాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల తాసిల్దార్ కృష్ణ చైతన్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ హాజరు అయి తాసిల్దార్ కు పూర్తిగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పరిధిలోని సర్వే.నెం=48 భగత్ సింగ్ నగర్ కాలనీ లో కొంత మంది వ్యక్తులు ప్రైవేట్ సర్వేయర్ తీసుకువచ్చి వాళ్లంతాలా వాళ్లుగా ప్రభుత్వ భూమి కోల్చుకునే ప్రమాదం ఉన్నది. దీనివలన కొంత మంది పట్టాలు రాని వారికి ఇబ్బందికరంగా ఉన్నది. అది రాజకీయంగా కొంత మందికి ఉపయోగ పడుతుంది కొంతమందికి ఇబ్బందికరంగా మారుతుంది. గతంలో మేము మీకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం వలన కోర్టు పేరుతో 3000 రూ సర్వేయర్ పేరుతో ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసే ప్రమాదము ఉన్నది జీవో నెంబర్ =58 ,ప్రకారం ఏ వ్యక్తికి కూడా పట్టాలో 80 గజాల కంటే మించి ఉండకూడదు కానీ గతంలో మీరు జారీ చేసిన పట్టాలు ఒకరికీ 120 గజాలు కొంతమందికి 118,116 ఇలా పట్టాలు వచ్చినాయి కాబట్టి దీనిని వెంటనే సరిదిద్ది పట్టాలు రాని వారికి పట్టాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. గతంలో మేము వినతిపత్రం ఇచ్చిన మీరు పట్టించు కోకపోవడం వలన నేడు ఈ సమస్య జటిలమవుతున్నది. పేద ప్రజలు పట్టాలు రానివారు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇప్పటికైనా మీరు వెంటనే ఈ ప్రాంతాన్ని సందర్శించి సర్వే చేయకూడదని ప్రభుత్వమే చేస్తుందని హామీ ఇవ్వవలసింది గా కోరుతున్నాము ప్రజలు ఇబ్బందులు పడకుండా మీరే బాధ్యత తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ నుండి మిమ్మల్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు విపి బాలరాజ్ మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు సిహెచ్ మాధవి, జి నాగరాజు, కే ప్రమీల, కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, బాపురాజు, రమాతార, నర్సమ్మ, ఆండాలు, ఇస్తారి, సరిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# నాచారంలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం






## ముఖ్యఅతిథి గా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ మార్చ్ 26**

చలివేంద్రం ని ఏర్పాటు చేసిన నాచారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసునూరి ప్రకాష్ రెడ్డి వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారుఉప్పల్ నియోజకవర్గం హెచ్ఎంటి నాచారం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రం ని పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ప్రకాష్ రెడ్డి ని అభినందిస్తున్నట్లు చెప్పారు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు.నాచారం ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు
ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, జి కృష్ణ రెడ్డి, కాప్రా సాయి, మహేష్ యాదవ్, ఎం శ్రీనివాస్ రెడ్డి, రమేష్, అశ్వత్థామ రెడ్డి, భువన గౌడ్, సునీల్ రెడ్డి, యూసుఫ్, కృష్ణ యాదవ్, నర్సింగ్ రావు, సుధాకర్ రెడ్డి, షరీఫుద్దీన్, ఫిరోజ్, రేవంత్, షాహిద్, పాషా, నరేష్, చి. నరేష్, రఘు, కృపాకర్, రాజేష్, శశి, బాల్‌రాజ్, శ్రీనివాస్ రెడ్డిఉమ, సునీత, సుష్మిత, మమత, విజయమ్మ, యాస్మీన్ పాల్గొన్నారు

# శ్రీ సాయి మోడల్ స్కూల్ వారి వార్షికోత్సవం





## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 26 మన ప్రజాశక్తి**

ఉప్పల్ శాంతి నగర్ లో శ్రీ సాయి మోడల్ స్కూల్ వారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ వెంకట్ రావు డైరెక్టర్ దేవి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.విద్యార్థులు నాట్యం, పాటలు, డ్రామా కార్యక్రమాలతో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "పాఠశాల పిల్లల యొక్క సృజనాత్మకతను ప్రోత్సహించే వేదికగా నిలుస్తుంది. ప్రతి కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తుంది, వారిలో నాణ్యమైన మానవీయ విలువలను పెంపొందిస్తుంది. వారి అభివృద్ధి కోసం ఎటువంటి కార్యక్రమాలు జరగడం ఎంతో అవసరం" అని తెలిపారు.
కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ జాన్ గణేష్ రాజేశ్వరి దేవి రజిని లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, అలుగుల భాస్కర్, మోహన్ నాయక్, గణేష్,స్థానికులు, టీచర్లు, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యం యం సి 9వ డివిజన్ మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా రోబో ఫ్యూజన్ ఫెస్ట్





## ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 26 మన ప్రజాశక్తి**

ఎం ఎం సి 9వ డివిజన్ మేడిపల్లిలోని శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన రోబో ఫ్యూజన్ ఫెస్ట్ (=శివిశీ ఖీబంఱశీఅ ఖీవర్) ఘనంగా జరిగింది. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) రోబోటిక్స్ రంగాల్లో పట్టు సాధించాలని వింగ్స్ ఆఫ్ ఇన్నోవేషన్ నినాదంతో విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ కార్యక్రమం అభినందనీయమని,ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులను భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయని,విద్యార్థులు తయారు చేసిన రకరకాల రోబోటిక్ మోడల్స్ తమను విశేషంగా ఆకట్టుకున్నాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శంభోజు రమేష్ బాబు చైర్ పర్సన్ శంభోజు శ్రీలత అకాడమిక్ కోఆర్డినేటర్ విశాల్ ఇంచార్జి ఆశ్ర పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా నీకు వందనం అని బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు సామాజిక సేవకులు రాపోలు నవీన్ కుమార్ కొనియాడారు

**నేరేడుచర్ల;-మార్చి 26 మన ప్రజాశక్తి**

గురువారం నేరేడుచర్ల పట్టణంలోని పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి దుద్దుల్ల అయ్యప్ప తల్లి అయిన దుద్దుల్ల నాగమ్మకు అభినందనపూర్వక సత్కారం జరిపారు అనంతరం వారు మాట్లాడుతూమండలంలోని లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుద్దుళ్ళ నాగమ్మ ఒక పేదమహిళ తన కుమారుడైన అయ్యప్ప ను చదివించుకునేందుకు ప్రతిరోజు గ్రామము నుండి నేరేడుచర్లకు వస్తుంది గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోయినప్పటికీ ఆటోలోనే ప్రతిరోజు వచ్చి కుమారుడిని చదివిస్తుందని, అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చదివిస్తోంది సాయంత్రం వరకు వీధుల్లో బిక్షాటన చేసి వచ్చిన చిల్లరడబ్బులతో జీవనం సాగిస్తోంది ఆటో కిరాయిలు కుటుంబ ఖర్చులు నానాటికి పెరుగుతుండడంతో కటికదరిద్రం అనుభవిస్తూ కూడా తనకుమారుడిని చదివించాలనే ఆమె పట్టుదల తపన ఆశయాన్ని ప్రతి ఒక్కరూ అభినందిస్తూన్నారనీ ఆతల్లి పట్టుదలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాని నవీన్ అన్నారు సమాజంలోని దాతలు స్పందించి ఆ మాతృమూర్తి కుటుంబానికి తగు సహాయమందించి, దూరం నుండి వచ్చే ఇలాంటి పేద విద్యార్థుల సౌకర్యం కోసం వాహన సదుపాయాలు కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థి తల్లి నాగమ్మ ప్రతిరోజుపాఠశాలకు విద్యార్థిని తీసుకుని రావడం, తీసుకువెళ్లడంపట్ల విద్యార్థి చదువు, భవిష్యత్తుపట్ల ఆమె అంకితభావం అభినందనీయమని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువులు, క్రమశిక్షణ, భవిష్యత్తుకోసం నిబద్ధతతో కృషి చేయాలని నాగమ్మ లాంటి తల్లులు ఆదర్శనీయమని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు తకెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.





# శ్రీరామనవమి -- ధర్మం వెలిగే పర్వదినం




**నేడే శ్రీరామనవమి**

**శ్రీరామ జయరామ జయ జయ రామ రామ" మంత్రం - సకల కార్యాల విజయ సిద్ధి తంత్రం..!!**

"శ్రీరామ జయరామ జయ జయ రామ" -- ఈ మహామంత్రం భక్తి, శాంతి, విజయానికి ప్రతీక. శ్రీరామనవమి పండుగ కేవలం ఒక పుట్టినరోజు వేడుక మాత్రమే కాదు,ధర్మం,నీతి,ఆచరణలో ఆదర్శాన్ని నిలబెట్టిన శ్రీరాముని జీవన తత్వాన్ని మనసారా ఆచరించాల్సిన పవిత్ర సందర్భం.త్రేతాయుగంలో చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రంలో శ్రీరాముడు జన్మించాడనే విశ్వాసం ఉంది. ఈ రోజున సూర్యుని ప్రాభవం పెరుగుతూ వసంత ఋతువు సౌందర్యం పరాకాష్టకు చేరుతుంది.అందుకే ఈ పండుగను ప్రకృతి పునరుజ్జీవనంతో, ఆధ్యాత్మిక ఉల్లాసంతో అనుసంధానిస్తారు.శ్రీరామనవమి ప్రత్యేకతలో ముఖ్యమైన అంశం సీతారామ కళ్యాణం.ఇది కేవలం ఒక వేడుక కాదు -- గృహస్థాశ్రమ ధర్మానికి ప్రతీక. సీతారాముల కలయిక ద్వారా పరస్పర విశ్వాసం,త్యాగం, ప్రేమ,కర్తవ్యబోధ వంటి విలువలు ప్రతిఫలిస్తాయి.ఇళ్లలో దేవాలయాల్లో ఈ కళ్యాణం నిర్వహించడం ద్వారా కుటుంబాల్లో ఐక్యత,శాంతి నెలకొంటాయని నమ్మకం.పండుగలో మరో విశిష్టత పానకం,వడపప్పు నైవేద్యం. వేసవి ప్రారంభంలో శరీరానికి శాంతి, శక్తి ఇచ్చే ఆహారాన్ని దేవుడికి సమర్పించి తరువాత భక్తులతో పంచుకోవడం ఆరోగ్యపరంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రయోజనకరం.ఇది "పంచుకోవడం" అనే సంస్కృతిని కూడా బలపరుస్తుంది.శ్రీరామనవమి రోజున రామనామ స్మరణకు అపారమైన ప్రాధాన్యం ఉంది. "రామ" అనే ఒక్క నామమే సహస్రనామాల ఫలితాన్ని ఇస్తుందని పురాణాలు చెబుతాయి.రామనామ జపం మనస్సుకు ప్రశాంతతను,ఆత్మకు పవిత్రతను అందిస్తుంది.అందుకే భక్తులు ఈ రోజు ఎక్కువగా జపం, పారాయణం చేస్తారు.తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామ కళ్యాణం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందింది.వేలాది మంది భక్తులు పాల్గొని ఈ మహోత్సవాన్ని దర్శిస్తారు.ఈ వేడుకలో ప్రభుత్వం తరఫున సమర్పించే తలంబ్రాలు, ముత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఇది భక్తి,సంప్రదాయం,రాజసత్తా కలయికకు చిహ్నంగా భావించబడుతుంది.శ్రీరాముడు కేవలం ఒక దేవుడు మాత్రమే కాదు -- ఆదర్శ రాజు, ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త.ఆయన పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించినందుకే "రామరాజ్యం" అనే భావన ఉద్భవించింది. సమానత్వం, న్యాయం, ధర్మం ఆధారంగా నడిచే సమాజం కోసం ఈ పండుగ మనకు స్ఫూర్తినిస్తుంది.ఈ పర్వదినంలో మరో విశేషం సామూహిక ఉత్సవాలు. రథయాత్రలు, ఊరేగింపులు, హరిదాసుల కీర్తనలు, భజనలు భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంచుతాయి.గ్రామాలు, పట్టణాలు అన్నీ ఒకే భక్తి వాతావరణంలో మునిగిపోతాయి.శ్రీరామనవమి ప్రత్యేకతలో ఆధ్యాత్మికత మాత్రమే కాదు,సామాజిక సందేశం కూడా ఉంది. నిజాయితీగా జీవించడం, మాట నిలబెట్టుకోవడం, పెద్దల గౌరవం, కుటుంబ బంధాలను కాపాడడం వంటి విలువలను శ్రీరాముడు తన జీవితం ద్వారా చూపించాడు. ఇవే మన జీవితానికి మార్గదర్శకాలు.చివరగా, శ్రీరామనవమి మనలోని చెడును తొలగించి మంచిని పెంపొందించుకోవాలని గుర్తుచేసే పర్వదినం.ప్రతి హృదయంలో రాముని నామం నిండిపోవాలి, ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలి.

**జై శ్రీరామ్! జై శ్రీరామ్! జై శ్రీరామ్!**




## స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ కోసం
# పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కాలేజీల బంద్





**పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు: ఆర్.ఉదయ్**
**జిల్లా కార్యదర్శి: మామిడాల ప్రవీణ్**

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం మార్చి 26.2026**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పది వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇల్లును ముట్టడిస్తామని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్ష, కారుదర్శులు ఆర్.ఉదయ్, మామిడాల ప్రవీణ్ లు అన్నారు.

స్కాలర్ షిప్స్, రియంబర్స్ మెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆలేరులో ప్రభుత్వ డిగ్రీ,పీజీ,ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీలను బంద్ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ , ఉదయ్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి నేడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, రియంబేర్స్ మెంట్లు పది వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, అధికారంలోకి రాగానే ఈ బకాయిలు అన్ని విడుదల చేస్తామని, ఏ సంవత్సరంకి ఆ సంవత్సరం స్కాలర్షిప్పులను విడుదల చేసి, విద్యారంగానికి 15% నిధులను కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీని తుంగలో తొక్కాడని అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు విడుదల చేయకుండా, ప్రైవేట్ యాజమాన్యాలు నిరంతర బందు నిర్వహించిన సందర్భంలో బంద్ విరమించండి స్కాలర్షిప్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, కేవలం మంత్రులకు సన్నిహితులుగా ఉన్న కాలేజీ యాజమాన్యాలకి మాత్రమే బిల్లులు విడుదల చేసి విద్యార్థులను యజమాన్యాలను మోసం చేశారని, స్కాలర్షిప్లు రాక విద్యార్థులు చదువు అయిపోయినా కూడా యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఒకవేళ సర్టిఫికెట్లు కావాలంటే విద్యార్థులని ఫీజులు కట్టమని ఇబ్బందిలకు గురి చేస్తున్నారని ఈ ఫీజులు కట్టలేని విద్యార్థులు పై చదువులకు కానీ ఉద్యోగాలకు గాని వెళ్లకుండా ఆగిపోతున్నారని అన్నారు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం తక్కువ శాతం నిధులను మాత్రమే బడ్జెట్లో పెట్టారని వాటిని కూడా వివిధ పథకాలకు మళ్లిస్తూ విద్యార్థులకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఈ మొండి వైఖరిని విడనాడకపోతే విద్యార్థులందరినీ పెద్ద ఎత్తున ఆందోళనకి పిలుపునిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని, అసెంబ్లీని ముట్టడిస్తామని మంత్రులు ఎవరిని రోడ్లపైకి రానివ్వమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని పెండింగ్ లో ఉన్న పదివేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి బకాయిపడిన 218 కోట్ల బిల్లులను విడుదల చేయాలని, విద్యారంగానికి కనీసం 30% నిధులను బడ్జెట్లో పెట్టాలని, వాటిని ఏ ఇతర పథకాలకు మళ్ళించకుండా విద్యారంగానికి మాత్రమే ఉపయోగించాలని, విద్యా వ్యవస్థను మెరుగుపరుస్తానని వేసిన విద్యా కమిషన్ లో ఉన్న లోపాలను సరిదిద్ది, విద్యార్థులకు ఉపయోగపడేలా ఆ కమిషన్ ని రూపకల్పన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వై. ఎల్ రాష్ట్ర నాయకులు బే జాడి కుమార్, ఆకుల కృష్ణ. పి.డి.ఎస్.యు నాయకులు తమ్మడి చరణ్,మామిడాల భాను, కళ్లెపు ప్రణయ్, నరసింహారెడ్డి, కమలేష్, దుర్గాప్రసాద్, విశాల్, సంధ్య, వైష్ణవి, బన్నీ, వరప్రసాద్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బండి నాగేశ్వరరావు

**అడవిదేవులపల్లి /మార్చి 26( మన ప్రజాశక్తి)**

అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన షేక్ సిద్దయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేయడం జరిగింది.అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు బంధువులకు బిఎల్ఆర్ బ్రదర్స్ ప్రవేశపెట్టిన ఈశ్వర బంధం ద్వారా 100 మందికి భోజన సదుపాయం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు,బండి నరసింహారావు,పసుపులేటి శ్రీనివాస్,శీలం వీరాంజనేయులు, మున్నా వెంకటేశ్వర్లు,బండి కొండలు,కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ ఫైర్ సేఫ్టీ మీద అవగాహన కార్యక్రమం



**మన ప్రజాశక్తి ఆలేరు మండలం**

**మార్చి 26.2026**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు ఆలేరు గవర్నమెంట్ హాస్పిటల్ లో సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్లు, సిబ్బంది మరియు ప్రజలకు ఫైర్ సేఫ్టీ మీద స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి ప్రమాద స్థలం నుండి ఎలా బయటకు రావాలి ఇతరులను ఎలా కాపాడాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది కె.శ్రీనివాస్, వి.నరేష్, ఏ ఎ.మల్లేషం, ఎన్. కరుణాకర్ పాల్గొనడం జరిగింది.



# అతివేగంగా వాహనాలు నడపవద్దు




**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నేరేడు చర్ల ఏ రవీందర్**

**నేరేడుచర్ల:-మార్చి 26 మన ప్రజాశక్తి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండల కేంద్రంలో ఆటో స్టాండ్ వద్ద అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి డ్రైవర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి, అతి వేగంగా వాహనాలు నడపవద్దు అని కోరారు.

# బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి వేడుకలు

**నేరేడుచర్ల:-మార్చి 26 మన ప్రజాశక్తి**

సూర్యాపేట జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం పేరు పెట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు గురువారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో దివంగత నేత బొమ్మగాని ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అలాగే ఆ తరువాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ పోరాటం లో పాల్గొని అసమాన పోరాటాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిలిచిన ధీరుడు అని అట్టడుగు వర్గాల కుటుంబాల పిల్లలు చదువుకోవాలనే ఆకాంక్షతో సూర్యాపేట కేంద్రంగా ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేసి దాతల నుంచి విరాళాలు సేకరించి అట్టి సొమ్మును పేద కుటుంబాల పిల్లల చదువు కోసం వినియోగించి ఎందరినో గొప్ప వ్యక్తులుగా శక్తులుగా తీర్చిదిద్ది తన యావత్ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసి మూడుసార్లు శాసనసభ్యుడిగా రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలిచినప్పటికీ చిల్లిగవ్వ ఆస్తి సంపాధించకుండా నిరాడంబ జీవితం గడిపిన బొమ్మగాని ధర్మభిక్షం పేరు సూర్యాపేట జిల్లాకు పెట్టడం ఎంతైనా సముచితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో కత్తి శ్రీనివాసరెడ్డి ముళ్ళ జానయ్య చిలకరాజు శ్రీను కొమ్రరాజు వెంకట్, కొప్పు లక్ష్మీనారాయణ బీసీ సంఘం నాయకులు ముత్యాల భాస్కర్ బుడిగే చంద్రయ్య గౌడ్ చామకూరి వీరయ్య గౌడ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ దొంతగాని వెంకటేశ్వర్లు గౌడ్ బండి శ్రీనివాస్ అనిల్ కొండ రాము గౌడ్ కిషన్ పాల్గొన్నారు.



## నవజాత శిశువును ప్రభుత్వానికి దత్తత



**నేరేడుచర్ల : మార్చి 26 మన ప్రజాశక్తి**

నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం అయిన ఇరుగు మనిత భర్త నాగరాజు గ్రామం పాలకవీడు (4) వ ఆడ బిడ్డకు జన్మను ఇచ్చింది ( గతం లో మూడు ప్రసవాలు ఆడ బిడ్డలే) వీరు రోజువారి కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారూ వారి ఆర్థిక స్థితి సరిగా లేని కారణంగా 4వ బిడ్డను సాకటం కష్టం అని భావించి ఇష్టపూర్వకంగా ఎవరి ఒత్తిడి లేకుండా వారికి పుట్టిన నవజాత శిశువును గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర నాగిని ఆధ్వర్యంలో ప్రభుత్వం వారికి బాలిక సంరక్షణ కొరకు దత్తత ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి డా. వెంకట రమణ ఉప జిల్లా వైద్యాధికారి డా. చంద్ర శేఖర్,ప్రోగ్రాం అధికారి డా. నజియా తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి



**ఎన్ ఎఫ్ సీ రోడ్ గణేష్ టీ పాయింట్ వద్ద ఉన్న యూ టర్న్ మూసేయాలి స్థానికులు అభ్యర్థన**
**కుషాయిగూడ సిఐ రాజు సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలను సందర్శించిన మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 26 మన ప్రజాశక్తి**

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని మరియు ఎన్ ఎఫ్ సీ రోడ్ గణేష్ టీ పాయింట్ వద్ద ఉన్న యూ టర్న్ మూసేయాలని స్థానికుల అభ్యర్థన మేరకు కుషాయిగూడ సిఐ రాజు సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలను సందర్శించిన మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ ఎఫ్ సీ రోడ్ గణేష్ టీ పాయింట్ వద్ద ఉన్న యూ టర్న్ మూసేయాలని అలాగే తిరుమల నగర్ కమాన్ దగ్గర, వెంకటేశ్వర నగర్ చౌరస్తా దగ్గర, ఇంద్రనగర్ ఫేజ్-2 కమాన్ దగ్గర, వసుంధర కాలేజ్ దగ్గర రోడ్డు ప్రమాదాల దృష్ట్యా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని సిఐ కి తెలపడం జరిగింది. రోజు వారి వ్యాపారాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై లింగారెడ్డి, మల్లేష్ గౌడ్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీలో బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 26 మన ప్రజాశక్తి**

మేడ్చల్-మల్కాజ్గిరి కార్పొరేషన్ హెడ్క్వార్టర్స్‌ను ఉప్పల్‌లో ఏర్పాటు చేయాలి ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి రామంతాపూర్‌లో కరెంట్ షాక్‌కు గురై మరణించిన 7 మంది కుటుంబాలకు సహాయం అందించాలి బాధిత కుటుంబాలకు ప్రకటించిన పరిహారం ఇవ్వాలి అసెంబ్లీలో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి



# మంత్రి కోమటిరెడ్డివెంకటరెడ్డి కీలక వ్యాఖ్య, చదువుతోనేకుటుంబాలు చక్కబడుతాయి.





**ప్రతి ఒక్కరూ పిల్లలను ఉన్నతచదువులు చదివించాలి నల్లగొండను అన్నిరంగాల్లో నంబర్ వన్ గా తీర్చిదిద్దుతా.**

**నల్లగొండ టౌన్: మార్చి 26 (మన ప్రజాశక్తి )**

సమాజంలో పేద,ధనిక తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క కుటుంబంలోని పిల్లలందరూ ఉన్నత చదువులను అభ్యసించినప్పుడే ఆ కుటుంబాలు అన్నివిధాల చక్కబడతాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బా ధ్యతా యుతంగా ఉన్నత చదువులు చదివించాలని విజ్ఞప్తి చేశారు.నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రా ష్ట్రం లోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని ఆయనపునరుద్ఘాటించారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో ని ర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అంతేకాక కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స మావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువు ద్వారానే కుటుంబాలు బా గుపడతాయని,అభివృద్ధి సాధ్య మని,అందువల్ల ప్రతి ఒక్కరు తప్ప కుండా పిల్లలను చదివించాలని కోరారు.తమ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా ప్రతి నియోజక వర్గంలో 200 కోట్ల రూపాయలతో అన్ని ఆధునిక సౌకర్యాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గా లలో యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మి స్తున్నదని చెప్పారు.కనగల్ లో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళా శాల చుట్టుపక్కల గ్రామాల విద్యా ర్థులకు ఎంతో ఉపయోగకరమని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యా ర్థుల మాదిరిగానే ఇంటర్ విద్యార్థు లకు కూడా వచ్చే విద్యా సంవత్స రం నుండి ఉదయం అల్పాహారంతో పాటు,మధ్యాహ్న భోజనం అందించనుందని,అందువల్ల త ప్పనిసరిగా పిల్లలను కళాశాలకుపంపించాలని ఆయన కోరారుతమ సొంత నిధులతో ప్రతీక్ ఫౌం డేషన్ ద్వారా నల్గొండలో జూనియ ర్ కళాశాల కట్టించడం జరిగిందని, అంతేకాక బొట్టు గూడా ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ తరహాలో నిర్మించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.స్వయం సహాయక మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రా ష్ట్ర ప్రభుత్వం రుణాల మంజూరుతో పాటు,నల్గొండ ఎస్ఎల్బీసీ సమీపంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో పెట్రోల్ పంపు నిర్మిస్తున్నదని,అక్కడే సూపర్ మార్కెట్,రెస్టారెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అంతేకాక అన్ని నియోజక వర్గాలలో ఇలాంటి పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయ ను న్నట్లు వెల్లడించారు.మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరాలని కోరారు. మహిళలు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆదాయం పొంద వచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కనగల్ ప్రభుత్వ జూ నియర్ కళాశాల చుట్టుప క్కల ప్రాంతాల గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రస్తుతం 62 మంది ఉన్న ఈ జూనియర్ కళాశాల స్ట్రెంత్ కళాశా ల భ వన నిర్మాణం తర్వాత తప్ప నిసరిగా పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికా రి దశ్రునాయక్,కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు మాట్లాడా రు.స్థానిక సర్పంచ్,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**పాలక వీడు:-మార్చి 26 మన ప్రజాశక్తి**

పాలకవీడు మండలంలో బొత్తలపాలెం గ్రామంలోని పీఎంశ్రీ ఎంపీపీస్ బొత్తలపాలెం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లు అధికారులుగా, ఉపాధ్యాయులుగా,కలెక్టర్ గా టంగుటూరి భవ్యశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కడప అవంతిక, ఎంపీపీగా పోతుగంటి యామిని, ఎంపీడీఓ గా పాలకట్ల వర్షిత, మార్తా సాయిరాం, ఎమ్మార్వో గా నాగేల్లి జగన్, పోతుగంటి మను, మండల విద్యాశాఖ అధికారిగా బొమ్మకంటి మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా షేక్ సన, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ యొక్క ప్రతిభను ప్రదర్శించి చాలా చక్కగా విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమం వలన పిల్లలు లో వున్నా నీగుడమైన శక్తి బయటకు వస్తుందని, విద్యార్థులు తమ భవిష్యత్ లో ముందుకు వెళ్ళడానికి,మంచి స్థాయికి వెళ్ళడానికి ఇప్పుడు వారు చేసే రోల్ అనేది చాలా ఉపయోగపడుతుంది అని ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్ అన్నారు.




## శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా ప్రారంభమైన శ్రీరామ నవమి మహోత్సవాలు

**నేరేడుచర్ల మార్చి 26 మన ప్రజాశక్తి**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శ్రీరామనవమి మహోత్సవాలలో భాగంగా గురువారం వైభవంగా ప్రారంభమైనాయి, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ప్రారంభం రోజు మామిడి తోరణాల అలంకరణ, వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతోవిశేష పంచామృతాభిషేకాలు, కళ్యాణ వస్త్రాల సమర్పణ, మహిళలచే పసుపు కొట్టించి స్వామి వారిని పెళ్లి కొడుకు నుచేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త కర్తలు రాచకొండ రామచంద్రరావు, రాచకొండ మధు, రాచకొండ నాగ మాధవరావు, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ



వెంకటరెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, మర్రు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, ఉమ్మడి సైదిరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు,గూండాసత్యనారాయణ, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, చెరుపల్లి కిషోర్ ,కాంపెల్లి నారాయణరెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇతర వాహనాలు ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి


**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాలకవీడు ఆర్ కోటేష్**

**పాలకవీడు:-మార్చి 26 మన ప్రజాశక్తి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలకావీడు మండల కేంద్రంలో ఆటో స్టాండ్ వద్ద అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి డ్రైవర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కోటేశ్ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి, అతి వేగంగా వాహనాలు నడపవద్దు అని కోరారు.



# ప్రజాకళలకు దారి దీపం సఫ్దర్ హష్మీ



సఫ్దర్ హష్మీ వీధినాటిక దార్శనికుడు. రంగస్థల కళాకారులకుగానీ, ఇతరేతర కళాకారులకుగానీ వీధినాటిక అంటే చిన్నచూపు. వీధినాటిక అంటే నినాదాలకు ఎక్కువ, డ్రామాకు తక్కువ అని చప్పరించే వాళ్ళు. ఇదేం కొత్తా! ఇంతకు ముందు మన దగ్గర చిందు భాగోతాలు, హరికథలు రోడ్డు మీద ఆడేవాళ్లు కదా%శా% దీనికే ఇంత గొప్పలా? అని తేలిగ్గా తీసి పారేసేవాళ్ళూ ఉన్నారు. హరికథలు, బుర్రకథలు, చిందు భాగోతాలు ఇవన్నీ పురాణాలు, ఇతిహాసాలు ఇతివృత్తంగా సాగేవి. మా భూమి, పోతుగడ్డ, ముందడుగు వంటి నాటకాలు నాజర్ బుర్రకథ వీటికి మినహాయింపు.వీధినాటిక ఇతివృత్తం సామాజిక జీవితం. అందుకే వీధినాటిక కేవలం ప్రయోగంగా మిగిలిపోలేదు. అలాగే వీధి నాటికను సఫ్దర్ హష్మీ ప్రయోగాత్మకంగా ముందుకు తీసుకురాలేదు. అనివార్యమైన పరిస్థితులలో తెచ్చిన ఆలోచనే తప్ప వీధినాటిక తన మేధో ఆవిష్కరణ అని సఫ్దర్ హష్మీ ఏనాడూ చెప్పలేదు.దేశంలో ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం పలుకుబడి వేగంగా దిగజారిపోతూ, మరోపక్క నుండి ప్రతిపక్షాలలో ఐక్యత నెలకొంటున్న తరుణంలో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించారు. ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ శక్తులు, వామపక్షాల మీద తీవ్ర నిర్బంధం మొదలయ్యింది. కార్మిక సంఘాలు ప్రజాసంఘాల కార్యకలాపాలు స్థంభించిపోయాయి.అభ్యుదయ నాటకాలు ప్రదర్శించే సంఘాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేది కార్మిక యువజన, విద్యార్థి సంఘాలే. ఆయా సంఘాల కార్యకలాపాలే నిర్బంధం మూలంగా దాదాపుగా స్థంభించిపోయిన నేపథ్యంలో ప్రజా నాట్యమండలినో, జన నాట్యమంచ్‌నో, మరో నాటక సంఘాన్నో ఆర్థికంగా ఆదుకునేది ఎవరు? ఇలాంటి విపత్కర పరిస్థితులలో నాటకం ప్రదర్శించడానికి హాలు, రంగాలంకరణ, లైటింగ్, మైకు వగైరాలకు అయ్యే ఖర్చులు లేకుండా అతి తక్కువ వ్యయంతో నాటకం ప్రదర్శించడానికి అంకురార్పణ చేసింది జననాట్య మంచ్.వీధినాటిక ఒక ప్రయోగం కాదు. పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించడంలో భాగంగా వీధినాటిక ముందుకు వచ్చింది. అటువంటి వీధినాటిక ఒక పోస్టరు లాగానో, ఒక కరపత్రంలాగానో, కవులు ఇచ్చే సందేశంలాగానో ఉంటే ఆ ప్రదర్శన గొట్టుబోతుందనీ, వీధినాటికను కళాత్మకంగా తీర్చిదిద్దాలనీ తపన పడ్డవాడు హష్మీ. పాలక వర్గాలు కళారంగాన్నీ తమ ప్రచార బాకాగా మలుచుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఏ కళారూపం అయినా అంతిమంగా ప్రజలకు చెందాలి అని విశ్వసించి కడకంటా అదే మార్గాన పయనించాడు హష్మీ. ఇవాళ దేశంలో మితవాద హిందూత్వ శక్తులది పై చెయ్యిగా ఉంది. లౌకిక, అభ్యుదయ ప్రజాతంత్ర శక్తులేమో ఈ మతతత్వ శక్తుల ప్రమాదం నుండి రాజ్యాంగాన్ని, సామాజిక జీవితాన్ని, భిన్న మతాలకు చెందిన ప్రజల మధ్యన ఐక్యతను కాపాడుకోవడం ఎలా అని ఆందోళన చెందుతున్నాయి. మతోన్మాద శక్తులను ఎదుర్కొనడానికి సఫ్దర్ జీవిత గాథలో మనకు రెండు అనుభవాలు ఉపకరిస్తాయి. మొదటిది 1986లో మత సామరస్య కమిటీ ఒకటి ఏర్పాటుచేసి ఆ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కృషి. రెండవది 1986-87లలో నిర్వహించిన అసంఘటిత రంగ కార్మికుల సమ్మెలకు కొనసాగింపుగా 1988లో ఏడు రోజులపాటు జరిగిన చారిత్రాత్మక సమ్మె. మత సామరస్య కమిటీ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడానికి కృషి చేస్తే 86, 87-88ల నాటి సమ్మెలు వర్గ ఐక్యతను పెంపొందించే దానికి ఉపకరించాయి. మతోన్మాద శక్తులు కేవలం పరాయి మతాల మీద ద్వేషాన్ని పెంపొందిస్తూ, ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీ విడగొడుతూ తాము బలమైన రాజకీయ శక్తిగా ఎదగడానికి నిరంతరం పనిచేస్తూండగా ఈ విద్వేషకర విధ్వంసకర చీకటి శక్తులను ఓడించడానికి ప్రజాస్వామిక, అభ్యుదయ శక్తులు నిరంతరం కృషి చేస్తూ ఉండాలి. ఈ కర్తవ్య నిర్వహణకు కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయడం, కార్మిక వర్గాన్ని చైతన్యపరచడం, వర్గ ఐక్యతను పెంపొందించేలా కృషి చెయ్యడం వామపక్ష శక్తులు మీద ఉన్న గురుతర బాధ్యత.మతోన్మాద శక్తుల చేతుల్లో అధికారం, డబ్బు, మీడియా ఉన్నాసరే ప్రజాక్షేత్రంలో నిరంతర కృషి ద్వారా మతోన్మాద శక్తులను నిలవరించడం సాధ్యపడుతుంది. అ అందుకు ప్రజా కళాకారులు భావజాల రంగంలో విస్తృత మైన కృషి చెయ్యాల్సి ఉంటుందని జన నాట్య మంచ్ అనుభవాల నుండి హష్మీ తేల్చిచెప్పాడు.

# అయినా హ్యాపీ న్యూ ఇయర్




కాలంతో పరుగు తీసే మనుషులు ఎన్ని సవాళ్ళైనా ఎదుర్కొంటూ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పుకుంటూనే వుంటారు. కాని వాస్తవాలు వాటి పాత్ర అవి పోషిస్తూనే వుంటాయి. 2026 తొలి రోజు పత్రికలు చూడండి. మన సమాజంలో వున్న వైరుధ్యాలేమిటో కొట్టవచ్చినట్టు కనిపించాయి. ఒడాఫోన్ కట్టాల్సిన 87 వేల కోట్లను కేంద్రం ప్రస్తుతానికి స్తంభింపచేసి మరో అయిదేళ్లపైగా పెద్ద రిలీఫ్ ఇచ్చింది. ఎ.పి సర్కారు 22 ( ఎ) భూములకు సంబంధించి కీలక నిర?యాలు ప్రకటించి వాటిని గుప్పిట పెట్టుకున్న బడా బాబులకు తీయటి కబురందించింది. దాదాపు 15 లక్షల కోట్లకు పైగా బడా బాబుల రుణాలు మాఫీ చేయడం బ్యాంకులకు పెనుభారం కాగా వాటి పరిస్థితి బాగానే వుందని రిజర్వుబ్యాంకు కితాబునిచ్చింది. మరోవైపున చూస్తే కార్మికులపై పనిగంటలు పెంచే లేబర్ కోడ్లను ఫ్రీ నోటిఫై చేస్తూ కేంద్రం దీనివల్ల వారి జీతాలు పెరుగుతాయని కొండంత అబద్ధం చెప్పేసింది. జెప్టో వంటి సప్లై కంపెనీలలో పని చేసే గిగ్ వర్కర్లు డిసెంబర్ 31న సమ్మె చేస్తామని ప్రకటించడంతో న్యూ ఇయర్ పార్సిళ్ల తాకిడిని తట్టుకోవడం కోసం వారికి అదనపు చెల్లింపులు ఇవ్వడానికి ఆఫర్లు ప్రకటించాయి కంపెనీలు. పోరాటమే మార్గమని చెబుతున్న సంకేతాలు ఇవి. అయితే ఇందులోనూ చిక్కులున్నాయన్నారు గిగ్ వర్కర్లు. ఇక సంక్షేమ హాస్టళ్లలో 45 మంది వరకూ పిల్లల మరణాల పట్ల బాధ్యత లేదా అంటూ హైకోర్టు నిలదీసింది. అయితే భారీ ఖర్చుతో కార్పొరేట్ స్కూళ్ల హాస్టళ్లలో చేర్చినా అక్కడా ఒత్తిడితో బలైపోతున్నారు పిల్లలు. చివరగా వీరశివాజీ వికృతాలాపనలకు విరుగుడుగా అనసూయా భరద్వాజ్ మరోసారి బికినీ ఫోటో విడుదల చేసి 'మా స్వేఛ్ఛ మాద'ని చాటుకుంటే నయన తార కూడా తనదైన వేషంతో కొత్త చిత్రం ఫోటో విడుదల చేశారు. కాలాన్ని ఎవరూ వెనక్కు మరల్చలేరు కదా?భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శక్తివంతమైన పాత్ర పోషించబోతున్నారనీ ఆయన హయాంలో ఏవో కీలక తీర్పులు రావచ్చునీ పరిశీలకులూ న్యాయ నిపుణులూ అంచనా వేస్తున్నారు. మొన్న మంగళవారం నాడు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు అక్షరాలా దాన్ని బలపర్చేవిగా వున్నాయి. రాజ్యాంగ పరమైన అంశాలను నిర్ధారించడానికి అవసరమైతే ఒకటికన్నా ఎక్కువ ఏర్పాటు చేస్తానని ఆయన చెబుతున్నారు. మహిళల హక్కులు, మత విశ్వాసాలకు సంబంధించి చాలా వివాదాలున్నాయని, వాటిని తప్పక పరిష్కరిస్తానని చెప్పేశారు. ఇక్కడ మతం అన్నప్పుడు అన్ని మతాలా లేక హిందూత్వ వాదుల ఇతర మతాల చాందసులు గగ్గోలు పెట్టే అంశాలేనా అన్నది సందేహాస్పదం. ఎందుకంటే ఇతరుల చాందసాలను గురించి చెప్పడం సులభం. తమను తాము దిద్దుకోవడం దుర్లభం. ట్రిపుల్ తలాక్ ఇస్లాంలోనే వుంది గానీ బహు భార్యత్వం వంటివి ఏ ఒక్క మతానికో పరిమితం కాదు. మహిళల హక్కులను ఏ మతచాందసమూ అంగీకరించదు. మరి సిజెఐ గారి మదిలో ఏముందో తెలియదు. 'సర్' పై తీర్పు కూడా రావాల్సి వుంది. ప్రస్తుత దఫా పూర్తయ్యాకనే దాన్ని తేలుస్తామని ఆయనన్నారు. అంటే ఇప్పుడు యథాతథంగా సాగనిస్తారన్నమాట. రక్షణ కోసం పౌరులు సుప్రీం కోర్టుకు, హైకోర్టులకూ అర్ధరాత్రి అయినా రావచ్చని ఆఫర్ చేస్తున్నారు. న్యాయవాదులు కచ్చితంగా చెప్పిన సమయంలోనే వాదనలు ముగించి మిగిలింది లిఖితంగా ఇవ్వాలని ఆదేశించారు. ఇదే సమయంలో జస్టిస్ విజరు విషో?రు, జస్టిస్ జెకె.మహేశ్వరి వంటి ప్రస్తుత సుప్రీం జడ్జిలు కొందరు ఆరెస్సెస్ అనుబంధ భారతీయ అభివ్యక్తి పరిషత్ సభలో చేసిన వ్యాఖ్యలు కూడా వివాదాస్పదంగా వున్నాయి. సామాజిక సమతుల్యతకు బయటి నుంచే గాక అంతర్గత శక్తుల నుంచి కూడా ముప్పు వుందని ఆయన అన్నారు. కేవలం భాష వంటి వాటి ఆధారంగా వ్యవస్థలు ఏర్పడరాదన్నారు. ఆ సభకు హాజరైన మరో హైకోర్టు జడ్జి ఒకరు మన రాజ్యాంగం ప్రాచీన భారతీయ చేతనపై ఆధారపడి వుందన్నారు. ఇప్పటికే అభిశంసన నోటీసు పరిశీలనలో వున్న మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వామినాథన్ కూడా త్వరలోనే దీపం వెలిగించేందుకు అవకాశం రావచ్చని సెలవిచ్చారు. న్యాయం ఎటు పోతున్నదో మరి చూడాలి.

# జనావళిని కాపాడే ఆరావళి



ఆరావళి శ్రేణి అతి పురాతన పర్వతాల, గుట్టల వరుస. ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు, నాలుగు రాష్ట్రాల్లో వ్యాపించి ఉత్తర భారతానికి రక్షణ గోడగా నిలిచాయి. ఆ శ్రేణి వల్ల థార్ ఎడారి తూర్పు దిశగా వ్యాపించడం లేదు. ఇసుక తుఫాన్లకు అడ్డుగోడ. ఆ యా రాష్ట్రాలకు నీటి ఎద్దడి రానీయకుండా భూగరాన్నే రీచార్జ్ చేస్తున్నాయి. పచ్చదనం నిండుగా ఉండి ఉత్తర భారతానికి ఊపిరితిత్తులుగా పిలవబడుతున్నాయి. అలాగే ఆ ప్రాంతంలో విలువైన ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయి. గనుల తవ్వకాలకు అనుమతుల విషయమై ఆరావళి శ్రేణి ప్రాంతం అనేక నిర్వచనాలకు గురవుతుంది. అందులో ఒకటి అధికారికమైంది. ఆ ప్రాంతంలో 100 మీటర్ల ఎత్తు కన్నా ఎక్కువగా ఉన్న భూభాగాలు లేదా ఒక దానికి మరొకటి 500 మీటర్ల కన్నా తక్కువ దూరంలో ఒక వరుసలో ఉండడం ప్రాతిపదికన ఆరావళిగా గుర్తించడం. ఈ నిర్వచనం ప్రకారం అయితే తొంభై శాతం ఏరియా గనుల తవ్వకాలకు లోనవుతుందని పర్యావరణ నిపుణుల ఆందోళన. పైగా ఆ ప్రాంతంలో ఎక్కడ తవ్వకాలు జరిగినా ఆ ప్రాంతమంతా నష్టపోతుంది తప్ప గిరిగీతల ప్రకారం నష్టం పరిమితమవ్వదు. ఈ నిర్వచనాన్ని సరే అంటూ సుప్రీం గతంలో తీర్పు ఇచ్చింది. ఇప్పుడు దాన్ని స్టే చేస్తూ ఈ విషయమై మరింత లోతుగా అధ్యయనం జరగాలని, అంతవరకూ గనుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వరాదంటూ అభిప్రాయపడింది. ఇది సమంజసం. ఇప్పటికే పర్యావరణ విధ్వంసంతో అనేక దుష్ప్రభావాలు చోటు చేసుకుంటున్నాయి. ఆరావళి కొండలు జనావళిని కాపాడే చేతులు. పాలకులు ఆ చేతుల్ని గౌరవించాలి తప్ప కీడు తలపెట్టరాదు.

# 10 నిమిషాల డెలివరీ రహస్యం ఇదే: జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్

**- 10 నిమిషాల డెలివరీ రహస్యాన్ని బయటపెట్టిన జొమాటో సీఈఓ**

**- డెలివరీ వేగం కాదు, దగ్గర్లో స్టోర్లు ఉండటమే కారణమన్న గోయల్**

**- ఆలస్యమైతే జరిమానాలు, ప్రోత్సాహకాలు లేవని స్పష్టీకరణ**

**- ట్రాఫిక్ ఉల్లంఘనలు సామాజిక సమస్యేనని వ్యాఖ్య**

**- నిరసనల మధ్యే న్యూ ఇయర్ రోజు 75 లక్షల ఆర్డర్ల డెలివరీ**



జొమాటో, బ్లింకిట్ అందిస్తున్న 10 నిమిషాల డెలివరీ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని ఆ కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ దీపిందర్ గోయల్ వెల్లడించారు. ఈ వేగవంతమైన డెలివరీకి డెలివరీ పార్ట్‌నర్లు వేగంగా వాహనాలు నడపడం కారణం కాదని, కస్టమర్లకు అత్యంత సమీపంలో దట్టంగా ఏర్పాటు చేసిన 'డార్క్ స్టోర్ల' నెట్‌వర్కే కీలకమని ఆయన స్పష్టం చేశారు. డెలివరీ ఏజెంట్ల భద్రతపై వస్తున్న ఆందోళనలు, న్యూ ఇయర్ సందర్భంగా కొందరు గిగ్ వర్కర్లు చేసిన సమ్మె నేపథ్యంలో ఆయన '%ఒ%' వేదికగా ఈ వివరణ ఇచ్చారు.గోయల్ ప్రకారం, ఒక ఆర్డర్ వచ్చినప్పుడు ప్యాకింగ్‌కు సుమారు 2.5 నిమిషాల సమయం పడుతుంది. డెలివరీ సగటున 2 కిలోమీటర్ల లోపు దూరంలోనే ఉంటుందని, గంటకు కేవలం 15 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించినా 8 నిమిషాల్లో చేరవచ్చని వివరించారు. డెలివరీ ఆలస్యమైతే తమ ఏజెంట్లకు ఎలాంటి జరిమానాలు విధించమని, అలాగే సమయానికి డెలివరీ చేసినందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా ఉండవని ఆయన తేల్చిచెప్పారు. దీనివల్ల వారిపై ఎలాంటి ఒత్తిడి ఉండదని పేర్కొన్నారు.డెలివరీ పార్ట్‌నర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలపైనా గోయల్ స్పందించారు. ఇది కేవలం డెలివరీ పార్ట్‌నర్ల సమస్య కాదని, మన సమాజంలోనే చాలా మందికి తొందర ఎక్కువ అని ఆయన వ్యాఖ్యానించారు. యూనిఫాంలో ఉండటం వల్ల తమ వాళ్లు సులభంగా కనిపిస్తారని అన్నారు. కాగా, నిరసనల మధ్యే న్యూ ఇయర్ రోజున జొమాటో, బ్లింకిట్ కలిసి రికార్డు స్థాయిలో 75 లక్షల ఆర్డర్లను డెలివరీ చేసినట్లు తెలిపారు.

# మళ్ళీ తూర్పు దేశాలకు వైజ్ఞానిక వైభవం!



విజ్ఞాన శాస్త్రపు ప్రయాణాన్ని, పరిణామాన్ని కూడా చరిత్రగా రాస్తే అది మానవ చరిత్రకు నకలుగా కనిపిస్తుంది. కాలం కలిసి రానప్పుడు అప్పటి దాకా జాజ్వల్యమానంగా వెలిగిన చోటి నుండి ఎక్కడ ఠికాణా దొరికితే అక్కడికి సైన్సు వలస పోయింది. అలా ప్రపంచంలో ఒక్కో యుగంలో ఒక్కో చోట అది కొలువు తీరింది. వెళ్లిన చోటల్లా వెలుగులు చిమ్ముతూ ఆ సమాజాల్ని విప్లవీకరించింది. మళ్లీ కష్టకాలం వస్తే మూటా ముల్లే సర్దుకుని మరో చోటు వెతుక్కుంది. విచిత్రమేమంటే అప్పుడప్పుడూ వెనకబడ్డా, మానవాళికి మల్లే మళ్ళీ మళ్ళీ దానికి మంచి రోజులే వచ్చాయి. కారణం సైన్సు చరిత్ర మానవ చరిత్ర ఒకటే గనుక!తొలి నాగరికతల్లో శాస్త్ర సాంకేతికాలు అప్పటి వ్యవసాయ సమాజ అవసరాల్ని గొప్పగా తీర్చాయి. ఈజిప్టు నుంచి హరప్పా దాకా, చైనా నుంచి మెసపొటేమియా దాకా బండ్లు, చక్రాలు, పడవలు, లోహాలు, ఖగోళం, పంచాంగం, గణితం, కొలతలు ఇలా ఎన్ని ఆవిష్కరణలు ఆ కాలంలో పురుడు పోసుకున్నాయో! ఈ క్రమంలో ఎన్ని ఇచ్చిపుచ్చుకోవడాలు జరిగాయో! చరిత్రలో అదే మనిషికయినా, సైన్సుకయినా మొదటి మహత్తర కాలం. కానీ కాలం విచిత్రమైంది. ప్రకృతి కన్నెర్రతో, మోయలేని భారంగా మారిన నగరాలతో ఆ మహా నాగరికతలు మట్టిపాలయ్యాయి. 'పెట్టుబడిదారీ శైశవాడంబరంగా' మిగిలిపొయ్యాయి. దీంతో వాటన్నిటా సైన్సుకు తలుపులు మూసుకుపొయ్యాయి.తర్వాత తూర్పు దేశాల వైజ్ఞానిక యుగం మొదలైంది. చైనా భారతదేశాల్ని శాస్త్రవిజ్ఞానం గాఢాలింగనం చేసుకొంది. అప్పటికి ఇనుము మనిషి హస్తగతమైంది. విస్తార వ్యవసాయ క్షేత్రాల్ని అతనికందించింది. దీంతో ఖగోళం, రసాయనం, వైద్యం, గణితం, గడియారం, తెరచాప, కాగితం, మందుగుండు, దిక్సూచి ఇలా ఎప్పుడూ ఎరగని ఆవిష్కరణలు ఈ దేశాల్ని ముంచెత్తాయి. సరికొత్త సామ్రాజ్యాలు, తాత్విక చింతనలు పుట్టుకొచ్చాయి. అదో వెలుతురు వెల్లువ. కానీ వాటన్నిటికీ మత ఛాందస పునరుత్థానాలు, తిర్యగ్ధోరణులు శాపాలుగా మారాయి. సైన్సు చిన్నబోయింది.ఆ తర్వాత శాస్త్ర విజ్ఞానం తార్కిక విజ్ఞానాన్ని కూడా వెంటపెట్టుకొని గ్రీకును చేరింది. ఎథిన్స్ గొప్ప వైజ్ఞానిక కేంద్రమైంది. సైన్సు శాఖోపశాఖలుగా విస్తరించింది. రోమ్ వీధుల్లో ఇంజనీ రింగు తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. నౌకా నిర్మాణం, జీవశాస్త్రం, ఖగోళ జ్ఞానం, కొత్త పుంతలు దొక్కాయి. అక్కడా సప్తరుషులు వెలిశారు. కానీ అనుభవ జ్ఞానం లేని భావ వాదం సైన్సును అంతకంటే ముందుకు పోనీకుండా అడ్డుకొంది. దాంతో ఆ శకం ముగిసింది

# దుర్గం చెరువు కబ్జా ఆరోపణలు..

**- హైడ్రా ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు**

**- ఆక్రమిత స్థలాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ పార్కింగ్‌కు ఇచ్చినట్లు గుర్తింపు**

దుర్గం చెరువు ఆక్రమణల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చెరువు స్థలాన్ని ఆక్రమించారన్న ఆరోపణల నేపథ్యంలో ఎమ్మెల్యేతో పాటు వెంకట్ రెడ్డి అనే వ్యక్తిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. హైడ్రా అధికారుల ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గం చెరువు పరిధిలో దాదాపు ఐదు ఎకరాల స్థలాన్ని కబ్జా చేసినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. చెరువు ప్రాంతాన్ని మట్టి, రాళ్లతో నింపి చదును చేశారని, అనంతరం ఆ స్థలాన్ని ఎస్‌టీఎస్ (%యు%) ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వారికి పార్కింగ్ కోసం అద్దెకు ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. ఇలా అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ భూమి ద్వారా నిందితులు అక్రమ ఆదాయం పొందుతున్నారని హైడ్రా తన ఫిర్యాదులో పేర్కొంది.వాస్తవానికి 2014లోనే హెచ్ఎండీఏ దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, నోటిఫికేషన్ ఉన్నప్పటికీ నిబంధనలను ఉల్లంఘించి ఆక్రమణలు జరిగాయని అధికారులు గుర్తించారు. ఈ ఆక్రమణలపై హైడ్రా సూపర్వైజర్ క్రాంతి ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు స్పందించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డిలపై బీఎన్ఎస్ చట్టంలోని 329(3), 3(5) సెక్షన్లతో పాటు పీడీపీపీ యాక్ట్ సెక్షన్ 3 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇరాన్‌పై కొనసాగుతున్న దాడులు

ఇరాన్‌పై ఏకపక్ష దాడులకు దిగిన అమెరికా తాత్కాలికంగా వెనక్కు తగ్గిందా? వెనక్కు తగ్గినట్టు ట్రంప్ గేమ్ ఆడుతున్నాడా? పోరును ఆపేందుకు ట్రంప్ దారులు వెతుకుతున్నాడా? దానిలో భాగంగానే ఇరాన్‌లో ఇంధన వ్యవస్థలపై ఐదు రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నట్లు ప్రకటించాడా! అవన్నీ ఒట్టి మాటలే అని టెహ్రాన్ ఎందుకన్నది! ఇరాన్‌పై దాడులు 25వ రోజులో ప్రవేశించిన మంగళవారం నాడు ఇది రాస్తున్న సమయానికి ఉన్న సందేహాలు ఇవి. ఒక్కటి మాత్రం వాస్తవం. ఇరాన్‌పై దాడులను అమెరికా–ఇజ్రాయిల్ కూటమి ఇంకెన్ని రోజులో కొనసాగించే అవకాశాలు లేవన్నది అత్యధిక విశ్లేషకుల అభిప్రాయం. దాడులు దీర్ఘకాలం కొనసాగితే అమెరికన్లలో వ్యతిరేకత మరింత పెరుగుతుందని, నవంబరులో జరిగే పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో ఓడిపోతే పదవీ కాలం పూర్తయ్యే వరకు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందనే భయంతో ట్రంప్ వెనకడుగు వేసేందుకు నిర్ణయించుకొని దారి వెతుక్కుంటున్నట్లు చెబుతున్నారు. దీనికి విరుద్ధంగా జరుగుతుందా? ఏమో! ఐదు రోజుల విరామం ప్రకటన చేసిన తరువాత కూడా సోమవారం రాత్రి, మంగళవారం నాడు దాడులు ఆగలేదు.అమెరికా బలహీనతలు, దాని ఎత్తుగడల వైఫల్యం గురించి పెద్ద ఎత్తున సాగుతున్న చర్చతో వెనక్కు తగ్గే అవకాశాలు ఉన్నాయనే విశ్లేషణలు వెలువడుతున్న సమయంలో ట్రంప్ 48 గంటల బెదిరింపు ప్రకటన చేశాడు. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే ఇరాన్ విద్యుత్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని ప్రకటించాడు. అయితే ఆ గడువు ముగిసిన వెంటనే ఐదు రోజుల పాటు దాడులను వాయిదా వేస్తామంటూ నాటకీయంగా సోమవారం సాయంత్రం ప్రకటించాడు. తమపై దాడులకు మరింత మంది సైనికులను కూడ గట్టుకొనేందుకే ఈ ప్రకటన చేశాడని ఇరాన్ స్పందించింది. తమ విద్యుత్ సంస్థలపై దాడులు జరిపితే తలెత్తే పర్యవసానాలకు భయపడి ట్రంప్ ఆ ప్రకటన చేశాడని ఇరాన్ జాతీయ టీవీ, ఇతర మీడియా సంస్థలు పేర్కొన్నాయి. రెండు దేశాల మధ్య చర్చల గురించి ఎవరేం చెప్పినప్పటికీ తెర వెనుక సంప్రదింపులు జరుగుతున్నట్లు ఊహాగానాలు వెలువడ్డాయి. ఇరాన్‌పై దాడులకు ట్రంప్‌ను ఎవరు ప్రేరేపించారనే అంశంపై రకరకాల వార్తలు వచ్చాయి. అయితే సోమవారం నాడు ట్రంప్ టెన్నెసీలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్‌పై నెపం మోపాయి. తన పక్కనే ఉన్న హెగ్‌సేత్‌తో ట్రంప్ మాట్లాడుతూ "వారు అణ్వాయుధాలను కలిగి ఉండకూడదంటే మనం వారిని వదల కూడదని నువ్వే కదా మొదట చెప్పింది" అన్నాడు. అంతా అధ్యక్షుడి చేతుల్లోనే ఉందన్నాడు తప్ప పీట్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఇతరులపై నెపం మోపటంలో ట్రంప్ ఘనుడు. ఇరాన్ చమురు క్షేత్రాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల గురించి తనకు తెలియదని కొద్ది రోజుల క్రితం చెప్పాడు. ఇరాన్ ప్రతిఘటన ఇలా ఉంటుందని తనకెవరూ చెప్పలేదన్నాడు. ఇప్పుడు మరొక కొత్త కథ చెప్పాడు. రేపు ఇంకెన్ని చెబుతాడో చూద్దాం.ఫిబ్రవరి 28న ప్రారంభమైన దాడులు ఎప్పుడు ముగుస్తాయో తెలియదు. ఇప్పటి వరకు ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ దాదాపు రెండు వేల దాడులు జరిపినట్లు అంచనా. ఆపరేషన్ ఎపిక్ ఫురీ పేరుతో అమెరికా, రోరింగ్ లయన్ పేరుతో ఇజ్రాయిల్ తెగబడుతున్నాయి. వందకు పైగా విమానాలను దాడులకు వినియోగించినట్లు చెబుతున్నారు. అత్యధిక దాడులు రాజధాని టెహ్రాన్ నగరం మీదే జరిగాయి. ఈ దాడులతో భారీగా నష్టపోయినప్పటికీ ఇరాన్ ఎందుకు వెనక్కు తగ్గటం లేదన్నది యావత్ ప్రపంచంలో చర్చగా ఉందంటే అతిశయోక్తి కాదు. సుప్రీమ్ నేత అయాతుల్లా అలీ ఖమేని, ఇతర అనేక మంది ప్రముఖులను పోగొట్టుకున్నప్పటికీ ధైర్యం కోల్పోలేదు. అమెరికా మీద గెలవటం అన్నది కల అని తెలిసినప్పటికీ ప్రతిఘటన దాడులు జరుపుతున్నది. ముందుగా దాడులు నిలిపివేయాలని, తమకు నష్టపరిహారం చెల్లించాలని, తమపై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి దాడులు జరపబోమనే హామీ కావాలని అమెరికాకే షరతులు పెట్టింది. తాను బలహీనంగా ఉన్నపుడు ఎదుటి వాడి బలహీనతల మీద దెబ్బకొట్టాలన్నది ఒక సూత్రం. ఇప్పుడు అదే జరిగింది. హోర్ముజ్ జలసంధిని దిగ్బంధనం చేయటంతో ఆ మార్గంలో చమురు, గ్యాస్ ఎగుమ తి, దిగుమతి చేసుకొన దేశాలు ప్రభావితమై అమెరికా మీద వత్తిడి తెస్తాయన్నది ఒకటైతే అమెరికా మిలిటరీ స్థావరాలను అనుమతించిన గల్ఫ్ దేశాల మీద దాడులు చేస్తే అవి కూడా వాషింగ్టన్ మీద ప్రభావం చూపుతాయన్నది ఇరాన్ అంచనా, అదే జరిగింది. నిజానికి ఈ విషయాలన్నీ ముందే చెప్పినా ఎవరూ ఖాతరు చేయలేదు. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు ఇప్పుడు కతార్, ఒమన్ తెర వెనుక కాల్పుల విరమణ యత్నాలు ప్రారంభించాయి. అయితే తొందరేం లేదు ముందు మాపై దాడులను నిలిపివేయనివ్వండి. అర్ధవంతమైన ప్రతిపాదనలతో రానివ్వండి అన్నట్లు ఇరాన్ తాపీగా ఉంది. ఎలాంటి చర్చలకూ సంసిద్ధత వెల్లడించలేదు. యుద్ధం మీద అమెరికా అదుపు కోల్పోతున్నదంటూ సోమవారం నాడు అమెరికా ప్రధాన మీడియాలో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఉభయపక్షాలూ ఎవరూ ఎవరిని నమ్మే స్థితి లేనందున చర్చలు అనుమానమే. ఒకవేళ తామే విజయం సాధించినట్లు అమెరికా ప్రకటిస్తే హోర్ముజ్ జలసంధి మీద ఇరాన్ ఆధిపత్యం నిర్ధారణ అవుతుంది. దాని అణు కార్యక్రమం కూడా కొనసాగుతుంది. రానున్న రోజుల్లో మరిన్ని దాడులు జరిపితే గల్ఫ్ దేశాల మీద ఇరాన్ దాడులు కొనసాగుతాయి. ఇరాన్ చమురు కేంద్రం ఖార్గ్ దీవి మీద దాడులకు దిగితే పరిస్థితి మరింతగా దిగజారుతుంది. మెరైన్ దళాలతో ఈ దీవిని చేరుకుంటే పెద్ద సంఖ్యలో అమెరికన్లను బందీలుగా ఇరాన్‌కు అప్పగించటమే అని రాజీనామా చేసిన ఉన్నతాధికారి కెంట్ హెచ్చరించాడు. అందువలన ఏకపక్షంగా దాడులను విరమించటమే అమెరికా ముందున్న మార్గం అని చెప్పవచ్చు. అయితే సామ్రాజ్యవాదం తన ఓటమిని అంత తేలికగా అంగీకరిస్తుందా? ఒకవైపు ఐదు రోజుల విరామం ప్రకటించిన ట్రంప్ మరోవైపు అదనపు దళాలను సమీకరిస్తున్నాడు. జపాన్‌లో ఉన్న సైనిక స్థావరం నుంచి రెండువేల మంది మెరైన్ (సముద్రం, భూమి మీదా దాడులు చేసే శిక్షణ పొందినవారు) దళాన్ని మధ్య ప్రాచ్యానికి తరలించారు. అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి మరో రెండున్నర వేల మందిని తరలిస్తున్నారు. ఏప్రిల్ నాటికి ఇతర మరికొన్ని దళాలను కూడా తరలించేందుకు నిర్ణయించారు.అమెరికా దూకుడు వైఖరిలో వచ్చిన మార్పుతో ఊహాగానాలు ఊపందుకున్నాయి. పాకిస్తాన్ కేంద్రంగా వాషింగ్టన్–టెహ్రాన్ చర్చలు ఈ వారంలో జరగవచ్చని రాయిటర్స్ పేర్కొన్నది. ఉభయ పక్షాలను దగ్గరకు చేర్చేందుకు ఈజిప్టు, టర్కీ తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. పాక్ సైన్యాధికారి మునీర్ రెండు దేశాల అధ్యక్షులతో ఈపాటికే సంప్రదింపులు జరిపినట్లు వార్తలు. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలీబ్‌తో ట్రంప్ అల్లుడు కుషనర్, రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ సంప్రదింపులు జరిపినట్లు ఇజ్రాయిల్ మీడియా పేర్కొన్నది. ట్రంప్ చర్యలకు నిరసనగా రాజీనామా చేసిన అమెరికా ఉగ్రవాద వ్యతిరేక సంస్థ మాజీ అధిపతి జో కెంట్ ఐదు రోజుల ట్రంప్ విరామ ప్రకటన గురించి స్పందించాడు. ముందుగా ఇజ్రాయిల్‌ను అదుపు చేస్తే తప్ప సంప్రదింపులు ముందుకు వెళ్లవని, అవి కొనసాగితే అమెరికా సంప్రదింపుల సామర్థ్యం బలహీనపడుతుందని చెప్పాడు. ఇజ్రాయిల్ గూఢచార సంస్థలు ఇచ్చిన తప్పుడు సమాచారం అమెరికాను యుద్ధంలోకి లాగిందని, అమెరికా విదేశాంగ విధానంపై ప్రభావం చూపిందన్నది కెంట్ అభిప్రాయం. యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన ఇరాన్ మరొక చర్య ఏమంటే గల్ఫ్ దేశాల్లో ఉన్న డేటా (సమాచార) కేంద్రాలపై దాడులు. ఈ కేంద్రాలు అమెరికా, ఇజ్రాయిల్ చేపట్టిన కృత్రిమ మేథ లక్ష్యాలను నెరవేర్చకుండా చేసేందుకు ఇరాన్ కేంద్రీకరించింది. అయితే అమెరికా కూడా టెహ్రాన్‌లో ఉన్న కేంద్రాల మీద దాడులు చేసింది. ఇప్పటి వరకు రెండు వైపులా ఐదు కేంద్రాలు దెబ్బతిన్నట్లు చెబుతున్నారు. ఇరవై తొమ్మిది సాంకేతిక కేంద్రాలపై దాడులు చేస్తామని ఇరాన్ ప్రకటించింది. సాంప్రదాయ యుద్ధంలో వంతెనలు, విమానాశ్రయాలు, నౌకా కేంద్రాల మీద కేంద్రీకరించటం తెలిసిందే. ఇప్పుడు యుద్ధంలో డేటా కేంద్రాలను కూడా వినియోగిస్తున్నందున వాటిని కూడా వదలటం లేదు. గల్ఫ్ దేశాలు వివాదాలకు దూరంగా ఉంటాయంటూ అమెరికా, ఇతర అనేక దేశాలు అక్కడ పెట్టుబడులు పెట్టాయి. తాజా పరిణామాలతో అవి ఆర్థికంగా నష్టపోవటమేగాక గల్ఫ్ దేశాల మీద ఉన్న నమ్మకం కూడా సడలటం ఖాయం. ఇరాన్‌కు వీటిని దెబ్బ తీయాలనే ఆలోచన కలగటానికి అమెరికా, ఐరోపా దేశాలు చూపిన మార్గమే. రష్యాను దెబ్బ తీసేందుకు ఈ దేశాలు ఉక్రెయిన్‌కు డేటా కేంద్రాల ద్వారా కీలకమైన రష్యా కేంద్రాల గురించి సమాచారం ఇవ్వటమేగాక ఉక్రెయిన్ దాడులను సమన్వయపరచటం, ఎప్పటికప్పుడు మాప్‌లను అందించటం వంటి సేవలను అందించాయి. నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్నట్లు ఇరాన్‌కు అవసరమైన సలహాలు, సమాచారాన్ని రష్యా అందిస్తున్నదని ఎవరైనా వాపోతే చేసేదేమీ లేదు!




## అవధులులేని ప్రైవేటు విద్యా వ్యాపారం




రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా ఉన్నత విద్యారంగం పెను మార్పులకు లోనవుతోంది. 'ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్టం–2016' ఒక వరప్రసాదమని పాలకులు ప్రచారం చేసినప్పటికీ, క్షేత్ర స్థాయిలో అది విద్యార్థులకు ఒక 'శాపం'గా మారింది. నేడు రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల నడక చూసినట్టయితే తాము రాజ్యాంగానికి అతీతంగా భావిస్తున్నట్టు కనిపిస్తుంది. దీనికి ఉదాహరణే గత కొంత కాలంగా మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎం.బి.యు)లో జరుగుతున్న పరిణామాలు. ఎం.బి.యు లోనే కాదు మిగిలిన ప్రైవేటు, డీమ్డ్, బ్రౌన్ ఫీల్డ్ యూనివర్శిటీలలోనూ ఇదే తంతు సాగుతున్నది. దోపిడి పెంచుకునేందుకే కావచ్చు ఎత్తైన భవనాలు, రంగురంగుల బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్నారు. ఒక్కసారి కాలేజీలోకి అడుగుపెట్టిన తరువాత విద్యార్థి మేధస్సు కంటే తల్లిదండ్రుల పర్సుకే ప్రాధాన్యత పెరుగుతుంది.మోహన్‌బాబు యూనివర్సిటీలో వెలుగు చూసిన ఫీజుల కుంభకోణం నేపథ్యంలో ఉన్నత విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ జరిపిన విచారణలో ఎవరూ ఉహించని నిజాలు బయటపడ్డాయి. అకడమిక్ ఫీజు కాకుండా 'కెరీర్ డెవలప్‌మెంట్' పేరుతో ఒక్కో విద్యార్థి నుండి రూ.50,000 నుండి రూ.1,00,000 అదనంగా వసూలు చేశారు. డే–స్కాలర్ విద్యార్థుల నుండి కూడా మెస్, హాస్టల్ చార్జీలు వసూలు చేస్తున్నట్లు నివేదిక తేల్చింది. బిల్డింగ్ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, ఇతర అడ్మినిస్ట్రేటివ్ ఫీజుల పేరుతో అదనంగా రూ.26.17 కోట్లు అక్రమంగా వసూలు చేసి పోగేసుకుంది యాజమాన్యం. ఇవి అధికారిక లెక్కలు మాత్రమే. అంతేకాకుండా అటెండెన్స్ మేనేజ్‌మెంట్‌లో అక్రమాలు, విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను దగ్గర పెట్టుకోవడం వంటి తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా, యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని యుజిసి, ఎఐసిటిఇ కి కమిషన్ సిఫార్సు చేసింది. విద్యార్థుల బాధ్యతలు శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీకి అప్పగించాలని సిఫారసు చేసింది. దీనితో యూనివర్శిటీ గుర్తింపు రద్దు విషయమై హైకోర్టు స్టే విధించింది.


## దావోస్ పర్యటనలతో 2.19 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్, మార్చి 26 స్వార్థ రాజకీయాల కోసం మాపై కోపంతో చేసే ఈ తప్పుడు ప్రచారం రాష్ట్రానికి మంచిది కాదని, ఇకనైనా వైఖరి మార్చుకోవాలని సూచించా రు. తను పర్యవేక్షించే శాఖల్లో పారదర్శకతకు కట్టుబడి ఉన్నానని, రాబోయే రోజుల్లోనూ అందుకు అనుగుణంగానే నడుచుకుంటామని స్పష్టంచేశారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయం లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీధర్‌బాబు సమాధానమిచ్చారు.2024 దావోస్ పర్యటనలో 18 ఎంవోయూల ద్వారా రూ. 40,232 కోట్ల పెట్టుబడులు, 2025 దావోస్ పర్యటనలో 26 ఎంవోయూల ద్వారా రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయించామని తెలిపారు. ఈ భూముల కేటాయిం పుతో ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం లభించిదన్నారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తించామని పేర్కొన్నారు.మా ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన దావోస్ పర్యటనలతో రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఈ పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభించాయ ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

## వివాహమైనా.. మతం మారినా కులం మారదు: అలహాబాద్ హైకోర్టు

**పుట్టుకతో వచ్చిన కులమే వర్తిస్తుందన్న ధర్మాసనం**
**ఎస్సీ మహిళపై దాడి, కులం పేరుతో దూషణల కేసులో తీర్పు**
**నిందితులు దాఖలు చేసిన క్రిమినల్ అప్పీల్‌ను కొట్టివేసిన న్యాయస్థానం**
**విచారణను ఎదుర్కోవాల్సిందేనని నిందితులకు ఆదేశం**


వివాహం లేదా మత మార్పిడి కారణంగా ఒక వ్యక్తి పుట్టుకతో వచ్చిన కులం మారదని అలహాబాద్ హైకోర్టు చారిత్రక తీర్పు వెలువరించింది. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులో నిందితులు దాఖలు చేసిన క్రిమినల్ అప్పీల్‌ను కొట్టివేస్తూ జస్టిస్ అనిల్ కుమార్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.పశ్చిమ బెంగాల్‌లోని ఎస్సీ వర్గానికి చెందిన ఓ మహిళపై దినేశ్ అనే వ్యక్తితో పాటు మరో 8 మంది దాడి చేసి, కులం పేరుతో దూషించారు. ఈ ఘటనలో బాధితురాలితో సహా ముగ్గురు గాయపడ్డారు. దీంతో బాధితురాలు వారిపై అలీగఢ్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,




ఐపీసీతో పాటు ఎస్సీ/ఎస్టీ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ప్రత్యేక న్యాయస్థానం నిందితులను ఆదేశించింది.అయితే, బాధితురాలు జాట్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తిని వివాహం చేసుకోవడం వల్ల ఆమె ఎస్సీ హోదా కోల్పోయిందని, కాబట్టి తమపై ఎస్సీ/ఎస్టీ చట్టం వర్తించదని వాదిస్తూ నిందితులు హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు.ఈ అప్పీల్‌పై ఫిబ్రవరి 10న విచారణ జరిపిన న్యాయస్థానం, నిందితుల వాదనను తోసిపుచ్చింది. "ఒక వ్యక్తి మతం మారినా, పెళ్లి చేసుకున్నా పుట్టుకతో వచ్చిన కులం మారదు. కాబట్టి పిటిషనర్ల వాదన నిరాధారమైనది" అని జస్టిస్ అనిల్ కుమార్ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. క్రాస్ కేసు ఉండటం అనేది ఫిర్యాదును కొట్టివేయడానికి ఒక కారణంగా పరిగణించలేమని పేర్కొంటూ, నిందితుల అప్పీల్‌ను కొట్టివేశారు. దీంతో నిందితులు అలీగఢ్ ప్రత్యేక కోర్టులో విచారణను ఎదుర్కోక తప్పని పరిస్థితి ఏర్పడింది.

# కొత్త హెల్త్ స్కీమ్ 15 రోజుల్లో

**సీఎం, డిప్యూటీ సీఎం సమక్షంలో ప్రారంభం**
**సీఈవోలుగా ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు, పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరు**
**ఉద్యోగ సంఘాల నాయకులకు సూచించిన సీఎస్ రామకృష్ణారావు**




హైదరాబాద్,


మరో పదిహేను రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సమక్షంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని ప్రారంభించాలని ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశంలో నిర్ణయించినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు.సచివాలయంలో గురువారం సీఎస్ అధ్యక్షతన జరిగిన ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సీవీ ఆనంద్, మహేశ్ దత్ ఎక్కా, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియా, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూలతోపాటు పలు ఉద్యోగ, ఉపా ధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు.ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ ఉద్యోగుల నూతన హెల్త్ స్కీమ్‌కు ఉద్యోగుల తరపున తమ బేసిక్ సాలరీలో 1.5 శాతం మొత్తాన్ని, ప్రభుత్వం తరపున కూడా 1.5 శాతం కేటాయించాలన్న ప్రతిపాదనను ఈ సమావేశంలో అంగీకరించారు. ఈ హెల్త్ స్కీమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను మరికొద్ది రోజుల్లో ఖరారుచేసి, ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని సీఎం, డిప్యూటీ సీఎంల ద్వారా ప్రకటించాలని ఉద్యోగ సంఘాల నాయకులకు సీఎస్ సూచించారు.ఈ సందర్భంగా ఈ నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం వివరాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో లక్షా 44 వేల మంది పెన్షనర్లు, రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా, 12.84 లక్షల మంది డిపెండెంట్లు ఉన్నారని తెలిపారు. ఈ ఉద్యోగులు, పెన్షనర్లలో నాలుగవ తరగతి ఉద్యోగులు, నాన్ గెజిటెడ్, గెజిటెడ్, పెన్షనర్లు తమ బేసిక్–పేలో 1.5 శాతం మొత్తాన్ని చెల్లిస్తే సంవత్సరానికి రూ.528 కోట్లు జమ అవుతాయని, అంతే మొత్తాన్ని ప్రభుత్వం తన వాటాగా ఇస్తుందని పేర్కొన్నారు.ఈ ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ఈ ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. ఉద్యోగులకు ఉత్తమమైన వైద్య సదుపాయాలను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని, ప్రస్తుతం ప్రతిపాదించిన నూతన హెల్త్ స్కీమ్ ఒక ముందడుగు అని సీఎస్ తెలిపారు. రానున్నకాలంలో ఈ పథకంలో మార్పులు, చేర్పులపై ట్రస్ట్ సమావేశంలో నిర్ణయిస్తారని పేర్కొన్నారు. మరికొన్ని రోజుల్లోనే దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించనున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీజీవో సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, తెలంగాణ సెక్రటేరియేట్ అసోసియేషన్ అధ్యక్షుడు జీ శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ దేవేందర్, పీఆర్‌టీయూకు చెందిన దామోదర్ రెడ్డి, తెలంగాణ యూటీఎఫ్‌కు చెందిన చావా రవి, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, తెలంగాణ రిటైర్డ్ అధికారుల సంఘం జేఏసీ అధ్యక్షుడు లక్ష్మయ్య, మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి, తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి చెందిన నాగాంబ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, ప్రధాన కార్యదర్శి సాయికుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మోహన్ నారాయణ, కార్యదర్శి నర్సరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కుటుంబంలో ప్రత్యేకం!

విక్టరీ వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వస్తున్న కొత్త చిత్రం 'ఆదర్శ కుటుంబం హౌస్ నంబర్ 47' (ఏకే 47). ఈ సినిమా చిత్రీకరణ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో కథానాయికగా శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించ లేదు. అయితే ఇప్పు డు ఈ సినిమాలో పూజా హెగ్డే కూడా భాగం కాబోతున్నట్లు సమాచారం.త్రివిక్రమ్ దర్శకత్వంలో పూజా హెగ్డే పలు చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. వీరి కలయికలో వచ్చిన 'అరవింద సమేత వీర రాఘవ', 'అల వైకుంఠపురంలో' సినిమా లు రెండూ బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించాయి. ఆ తర్వాత ఆమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. మళ్లీ ఇన్నాళ్లకు త్రివిక్రమ్ మరోసారి పూజా కు ఛాన్స్ ఇవ్వబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇందులో శ్రీనిధి శెట్టి మెయిన్ హీరోయిన్ కాగా.. ఓ స్పెషల్ సాంగ్‌నున పూజాహెగ్డేతో ప్లాన్ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇక ఈ చిత్రంలో నారా రోహిత్ నటిస్తున్నట్టు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి.ఆయన ఈ సినిమాలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారని, ఇది కథలో చాలా కీలకమైన రోల్ అని అంతా చెప్పుకొంటున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్ రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఈ సిని మాను 2026 వేసవిలో రిలీజ్ చేయనున్న ట్లు మేకర్స్ ప్రకటించారు. కానీ ఈ ఏ డాది ద్వితీయార్థంలో ప్రేక్షకుల ముం దుకు వచ్చే అవకాశం ఉంద ని టాక్.



## వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం



రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా మార్చి 19న విడుదలైన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. కేవలం ఏడు రోజుల్లోనే రూ. 1,006 కోట్లు వసూలు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే, ఈ సినిమాలోని ఒక పాత్రను కించపరిచేలా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలపై దర్శకుడు ఆదిత్య ధర్ తీవ్రంగా స్పందించారుసినిమాలో 'జస్కీరత్' అనే సిక్కు పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఫొటో పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తో సృష్టించిన నకిలీ చిత్రం అని ఆయన స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీపై 'కాంతార' నటుడు ఫైర్

అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇంధన కొరత నేపథ్యంలో దేశ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునివ్వడంపై 'కాంతార' నటుడు కిషోర్ సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడ్డారు. గత పదేళ్లలో దేశాన్ని కులమతాల వారీగా విడగొట్టి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని కలిసి ఉండాలని అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు.దేశాన్ని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులుగా విడగొట్టి ప్రజల మధ్య ద్వేషాన్ని నింపిన తర్వాత, ఇప్పుడు విపత్తులు వస్తున్నాయని అందరినీ ఏకం కావాలని కోరడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. నోట్ల రద్దు, రఫేల్ ఒప్పందం, కరోనా లాక్‌డౌన్, అగ్నివీర్, వ్యవసాయ చట్టాల వంటి కీలక నిర్ణయాల సమయంలో ప్రజలను, ప్రతిపక్షాలను కనీసం సంప్రదించారా? అని నిలదీశారు.కరోనా సమయంలో సుమారు 50 లక్షల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం వారిని లెక్కలోకి తీసుకోలేదని కిషోర్ మండిపడ్డారు. ప్రజలు గొర్రెల మందలా చావడానికి సిద్ధంగా లేరని హెచ్చరించారు. మణిపూర్, కశ్మీర్, లడఖ్ సమస్యలపై ప్రధాని మౌనాన్ని ఆయన తప్పుబట్టారు.యుద్ధ నేరాలకు పాల్పడుతున్న దేశాధినేతలను (ఇజ్రాయెల్) కౌగిలించుకునే ముందు ప్రజల అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నిస్తూ, ప్రధాని తీరును 'నాన్-బయోలాజికల్ మ్యాడ్నెస్' (అశాస్త్రీయమైన వెర్రితనం)గా అభివర్ణించారు. దేశ అత్యున్నత పదవికి గౌరవం ఇవ్వలేని వారు ఆ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.



# 'బ్యాండ్ మేళం' మూవీ రివ్యూ

'కోర్ట్' చిత్రంతో అలరించిన జంట హర్ష రోషన్, శ్రీదేవి ముఖ్యతారలుగా నటించిన తాజా చిత్రం 'బ్యాండ్ మేళం'. పలు విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన కోన వెంకట్ తన నిర్మాణ సంస్థలో ఈ చిత్రాన్ని నిర్మించాడు. 'కోర్ట్' చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ యువ జంటకు 'బ్యాండ్ మేళం' మూవీ సక్సెస్‌ను అందించందా? సినిమాలో ప్రేక్షకులను అలరించే అంశాలున్నాయా? లేదా అనేది చిత్ర సమీక్షలో తెలుసుకుందాం.. గిరి (హర్ష రోషన్) తనకు చదువు సరిపడదని చదువును మధ్యలోనే మానేసి సంగీత దర్శకుడు అవ్వాలనే కోరికతో ఫ్రెండ్స్‌తో కలిసి ఓ బ్యాండ్ బ్యాచ్‌ను రన్ చేస్తుంటాడు. గిరి మరదలు రాజీ (శ్రీదేవి) చదువులో టాపర్‌గా ఉంటుంది. ఈ ఇద్దరికి పెద్దయ్యాక పెళ్లి చేయాలని ఇరువురి తల్లిదండ్రులు చిన్నప్పుడే నిర్ణయించుకుంటారు. కానీ పరిస్థితులు మారిపోవడం. దీనికి తోడు గిరి చదువుకోకుండా, ఎటువంటి లక్ష్యం లేకుండా ఉండటంతో రాజీ కూడా గిరిని దూరం పెడుతుంది. కానీ గిరి మాత్రం రాజీ తనకు కాబోయే భార్య అని అందరికి చెప్పుకొంటుంటాడు. కానీ రాజీ తండ్రి, సాయన్న



(సాయికుమార్) ఓ పెళ్లి సంబంధం చూసి రాజీకి పెళ్లి చేయాలని అనుకుంటాడు. ఈ సమయంలో రాజీ ఏం చేసింది? రాజీ, గిరిల పెళ్లి జరిగిందా? గిరి తన మరదలు మనసు గెలిచాడా? లేదా? సంగీత దర్శకుడిగా ఎదగాలనే అతని కల ఫలించిందా? లేదా తదితర విషయాల్ని వెండితెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

# వర్మ చిన్నప్పుడు ఏం కావాలనుకున్నాడో తెలుసా?



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన మనసులోని మాటలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటారు. తాజాగా ఆయన తన చిన్ననాటి కల గురించి ఓ ఆసక్తికర విషయం చెప్పారు. సుమారు 10 ఏళ్ల వయసులో ఆటో రిక్షా డ్రైవర్ కావాలని బలంగా కోరుకున్నానని, యాక్సిలరేటర్ పెంచినప్పుడు వచ్చే 'వ్రూమ్ వ్రూమ్' సౌండ్ తనను విపరీతంగా ఆకర్షించేదని గుర్తుచేసుకున్నారు. కాలంతో పాటు తన ఆశయాలు ఎలా మారాయో చెప్పారు."నాకు పదేళ్ల వయసులో ఆటో డ్రైవర్ అవ్వాలని విపరీతమైన కోరిక ఉండేది. ఆటో యాక్సిలరేటర్ పెంచినప్పుడు వచ్చే 'వ్రూమ్ వ్రూమ్' శబ్దం నన్ను చాలా ఆకర్షించేది. ఆ తర్వాత ఓ పదిహేనేళ్ల వయసులో మా కజిన్‌ను చూసి స్ఫూర్తి పొంది, అడవిలో బతకాలని అనుకున్నాను. మరికొన్నేళ్లకు ఇంజనీర్ అవ్వాలనిపించింది, కానీ మళ్లీ మనసు మార్చుకుని డైరెక్టర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను.ఇలాగే, ఒకప్పుడు ఎనిడ్ బ్లైటన్ పుస్తకాలను విపరీతంగా చదివేవాడిని. కానీ జేమ్స్ హాడ్లీ చేజ్ రచనలు పరిచయమయ్యాక వాటిని పక్కన పెట్టేశాను. అప్పట్లో జేమ్స్ హాడ్లీ చేజ్ కంటే గొప్ప రచయిత లేడనుకునేవాడిని. కొన్నేళ్ల తర్వాత ఫ్రెడరిక్ ఫోర్సైత్ పుస్తకాలు చదివాక, నా ఊహకు మించి ఆశ్చర్యపోయాను.